ప్రజాశక్తి విజయవాడ

ఆదివారం
జనవరి - 7
2018
పేజీలు 12



ఆంధ్రా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మంత్రి దేవినేని

ఇఒపై వేటు

క్షుద్రపూజలు జరగలేదట...
పాలనాపరమైన తప్పులు దొర్లాయట...
సిఎం చేతిలో తాంత్రిక పూజల దర్యాప్తు నివేదిక
ఇన్‌చార్జి ఇఒగా దేవాదాయ కమిషనర్ అనూరాధ


సూర్యకుమారి


అనురాధా

ప్రజాశక్తి - విజయవాడ సిటీ ప్రతినిధి, ఇంద్రకీలాద్రి

దుర్గగుడిలో తాంత్రిక పూజల వ్యవహారంపై శనివారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజయవాడలోని సిఎం క్యాంపు కార్యాలయంలో దేవాదాయ శాఖా మంత్రి మాణిక్యాలరావు, సతీష్‌చందర్, నగర పోలీస్ కమిషనరు గౌతంసవాంగ్ నివేదికలు సమర్పించారు. ఈ నివేదికల్లో తాంత్రిక పూజల విషయాన్ని గోప్యంగా ఉంచి పాలనాపరమైన తప్పులు దొర్లాయంటూ అధికారులు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ పాలనాపరమైన తప్పులు దొర్లాయని, ఈనేపథ్యంలో ఆలయ ఇఒ సూర్యకుమారిని రిలీవ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. తాత్కాలిక ఇఒగా దేవాదాయశాఖ కమిషనరు అనూరాధను నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విచారణ కొనసాగుతోందన్నారు. ప్రాథమిక విచారణలో క్షుద్రపూజుల జరగలేదన్నారు. దుర్గగుడిలో పరిపాలనాపరమైన, విధానపరమైన లోపాలున్నాయని అన్నారు. ఆలయంలోకి బయట వ్యక్తుల ప్రవేశం తప్పేనన్నారు.

దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరగలేదన్నట్లు నివేదిక ఇవ్వాలని దేవాదాయ, పోలీసు శాఖల దర్యాప్తు అధికారులపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వత్తిళ్లు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ పెద్దల అభీష్టం తెలుసుకుని ఆ విధంగా నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. తాంత్రిక పూజల ఆరోపణల నుండి బయటపడేందుకు ప్రభుత్వం దేవాదాయశాఖ, పోలీసుశాఖలతో వేర్వేరుగా విచారణ కమిటీలను వేసింది. దేవాదాయశాఖ తరపున ఎడిసి క్యాడర్ అధికారి రఘునాధ్, దేవాదాయశాఖ ఆగమశాస్త్ర సలహాదారు చిర్రావూరు శ్రీరాంశర్మలతో కూడిన కమిటీని నియమించారు. ఐఎఎస్ అధికారి సూర్యకుమారి ఇఒగా పనిచేసే ఆలయంలో వివాదం నేపథ్యంలో సీనియర్ ఐఎఎస్, న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు చేస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చేవి. అలా కాకుండా ఐఎఎస్ అధికారిని విచారించేందుకు అంతకంటే తక్కువ స్థాయి అధికారిని విచారణాధికారిగా నియమించారు. దీంతో దేవాదాయశాఖ విచారణ ఇఒకు అనుకూలంగా ఉంటుందని అందరూ భావిస్తున్నారు. నివేదిక కూడా అదేరీతిన తయారు చేసి దేవాదాయశాఖ కమిషనరుకు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉంటే నగర పోలీసు కమిషనర్ గౌతంసవాంగ్ పోలీస్‌శాఖ తరపును నివేదిక సమర్పించాల్సి ఉంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు వన్‌టౌన్ పిఎస్‌లో డిసిపి కాంతిరాణాటాటా, పశ్చిమ ఎసిపి రామకృష్ణ స్వయంగా ఆలయ సిబ్బంది, అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు, పరిచారకులు, సెక్యూరిటీ సిబ్బందిని విడివిడిగా విచారించినట్లు సమాచారం. అర్చకులను విడివిడిగా పోలీసులు తమ శైలిలో ప్రశ్నించడంతో 'అమ్మ ఆదేశాలతో పూజలు చేశాం. మేమేమి చేయగలం, చిరుద్యోగులం, మమ్మల్ని వివాదంలోకి లాగొద్దు' అని దర్యాప్తు అధికారులను బతిమిలాడుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. తాంత్రిక పూజలు జరిగాయని అత్యధిక మంది భావిస్తుండగా, అధికారపార్టీలోని అగ్రనేతలు తాంత్రిక పూజలు జరగలేదని, ఇఒకు మద్దతుగా వాదిస్తున్నారు. టిడిపిలోని పెద్దలు తాంత్రిక పూజలు జరగలేదని చెబుతుండగా, పాలకమండలి సభ్యులు మాత్రం పూజలు జరిగాయని అంటున్నారు. దీంతో ఏమీ జరగకపోతే ప్రభుత్వ పెద్దలు రంగప్రవేశం చేయాల్సిన అవసరమేముందనే వాదన బలంగా వినబడుతోంది. అంతేగాకుండా ఓ అర్చకునిపై చర్యలు ఎందుకు తీసుకున్నట్లు? ప్రధాన అర్చకునికి మెమో ఎందుకు

మిగతా 4లో

ఎగసిన ఐరన్ ద్రవం

కార్మికులను కబళించింది - పలువురు పరామర్శ
రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారానికి సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - గన్నవరం

బతుకు తెరువు కోసం రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులను విధి బలితీసుకుంది. పనిచేస్తున్న చోటే మృత్యువు కబళించింది. కాగుతున్న ఐరన్ ద్రవం లావాలాగా ఎగిసిపడి ఒంటి మీద పడడంతో ఇద్దరు కాలిపోయారు. మరో ఆరుగురు తీవ్రంగా కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషాదకర ఘటన మండలం సూరంపల్లి సమీపంలోని జీఎస్ అల్లాయ్ కంపెనీలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. విజయవాడకు చెందిన గంటా ప్రసాదరావు గత పదేళ్లుగా ఈ ఫ్యాక్టరీని


ఐరెన్ బాయిల్

నడుపుతున్నాడు. పాత ఇనుమును సేకరించి


ఆంధ్రా ఆస్పత్రిలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు రఘు, వైఎన్ తదితరులు

కరగపెట్టి ఓడలు తయారీ, వివిధ సంస్థలకు అవసరమైన ఐరన్ ఆకృతులను తయారుచేస్తుంటారు. ఇక్కడ ఆంధ్రాతోపాటు తెలంగాణా, ఉత్తరప్రదేశ్ నుండి వచ్చే ఆర్డర్లకు అవసరమైన ఐరన్ ఆకృతులను తయారు చేస్తుంటాడు. ఇక్కడ ఆంధ్రతోపాటు ఒడిస్సా, తెలంగాణా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు సుమారు 150 మంది వరకు పనిచేస్తుంటారు. ప్రతిరోజూ ఉదయం 9 నుండి

మిగతా 4లో

ఎన్నికల ప్రచార వేదికగా జన్మభూమి

సిపిఎం నాయకులు దోనేపూడి కాశీనాథ్
ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలి
అరెస్టులకు భయపడేది లేదు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ ప్రతినిధి

ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార వేదికగా మార్చవద్దని, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండేలా చూడాలని సిపిఎం పశ్చిమ కృష్ణా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత జన్మభూమి నుంచి ఇప్పటి వరకు కొండ ప్రాంత వాసుల ఇళ్ల రిజిస్ట్రేషన్, కృష్ణాకరకట్ట రిటైనింగ్ వాల్, సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్‌లో చెత్త తరలింపు వంటి ప్రధాన సమస్యల్లో ఏ ఒక్కటీ పరిష్కరం కాలేదన్నారు. ప్రజలిచ్చిన దరఖాస్తులకు సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టు (ఎటిఆర్)ను సైతం సభల్లో సరిగా తెలియపరచడం లేదన్నారు. ఈ సభల్లో దరఖాస్తులు ఇచ్చిన వారికి రసీదులు ఇవ్వడంలేదన్నారు. పోలీసుల ప్రహారాలో జన్మభూమి సభలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశం లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. నాలుగు రోజులుగా జరుగుతున్న సభల్లో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు ప్రయత్నించిన సిపిఎం నేతలను అరెస్టు చేసి ఉంగుటూరు, తోట్లవల్లూరు స్టేషన్‌లకు తరలించారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాడుతుందన్నారు. అరెస్టులకు భయపడేది లేదన్నారు. ప్రజా ప్రతినిధులు నడుపుతున్న సభలో నోడల్ అధికారులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని విమర్శించారు. జన్మభూమి కమిటీల పేరుతో టిడిపి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను సభల్లో కూర్చోబెట్టి ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహించడం సిగ్గుచేటన్నారు. గత జన్మభూమిలో నుంచి ఇప్పటి వరకు ప్రజలు ఇచ్చిన ఒక్క దరఖాస్తును కూడా ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. తూర్పు నియోజకవర్గంలోని కృష్ణలంక ప్రాంతలో రిటైనింగ్ వాల్ నిర్మాణం, సింగ్‌నగర్, వాంబే కాలనీల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాల పట్టాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం తూర్పు, సెంట్రల్, పశ్చిమ సిటీ కార్యదర్శులు బోజెడ్ల నాగేశ్వరరావు, డి.విష్ణువర్ధన్, నాగోతి ప్రసాద్ పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ అమరావతి మారథన్-2018లో భాగంగా ఆదివారం నిర్వహిస్తున్న 21కె రన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నగర కమిషనర్ జె.నివాస్ కోరారు. దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన అమరావతి మారథన్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నగర కమిషనర్ ప్రారంభించారు.

మారథాన్‌ను విజయవంతం చేయాలి

నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్

ప్రజాశక్తి-విజయవాడ

నగరపాలక సంస్థ అమరావతి మారథన్-2018లో భాగంగా ఆదివారం నిర్వహిస్తున్న 21కె రన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నగర కమిషనర్ జె.నివాస్ కోరారు. దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన అమరావతి మారథన్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నగర కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా పరిపాలనా విభాగం, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ అవుట్ డోర్ స్టేడియం నుంచి 21కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొని విజేతలకు బహుమతులు అందిస్తారని చెప్పారు. మూడు కేటగిరిలలో అమరావతి మారథన్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. మొదటి కేటగిరిలో 21.1 కెఎం, రెండో కేటగిరిలో 10 కెఎం, మూడో కేటగిరిలో 5 కెఎం రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారథాన్‌లో విజేతలకు రూ.20 లక్షల నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. అమరావతి హాప్ మారథన్ రన్ ఇందిరాగాంధీ స్టేడియం నుంచి ప్రారంభమై పోలీసు కంట్రోల్ రూమ్ మీదుగా ప్రకాశం బ్యారేజి, సిఎం నివాసం వద్ద యు టర్న్ తీసుకొని, తిరిగి స్టేడియం వద్దకు చేరుకుంటుందన్నారు. ఈ రన్‌లో పాల్గొనేందుకు ఇప్పటి వరకు 8 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. రన్‌లో పాల్గొనే వారికి తాగునీరు, ఎనర్జీ డ్రింక్‌లతోపాటు ప్రథమ చికిత్స కేంద్రాలను అందుబాటులో ఉంచడమైందని పేర్కొన్నారు. అవారా ఆర్గనైజేషన్ ద్వారా అనాధ పిల్లలు, సీనియర్ సిటిజన్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నారు. ముగింపు సందర్భంగా స్టేడియం ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారన్నారు.



మారథన్ వివరాలను వెల్లడిస్తున్న కమిషనర్


విలేకరులతో మాట్లాడుతున్న రాజశేఖర్

మత్స్యకారులను దూషించడం సరికాదు

ప్రజాశక్తి-గాంధీనగర్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన మత్స్యకారులను దూషించిన సిఎం చంద్రబాబు మత్స్యకారులకు క్షమాపణ చెప్పాలని మత్స్యకార హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సైకం రాజశేఖర్ అన్నారు. స్థానిక గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిసి (ఎ) జాబితాలో ఉన్న మత్స్యకారులను ఎస్‌టిలో చేరుస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు గెలిచిన తరువాత మత్స్యకారులను విస్మరించడం దారుణం అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో చంద్రబాబును కలిసేందుకు వెళ్లిన మత్స్యకార నాయకులపై దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. సముద్రతీర ప్రాంతాల్లో కంపెనీలకు అనుమతులిచ్చి మత్స్యసంపదను నాశనం చేస్తున్న చంద్రబాబు రానున్న రోజుల్లో మత్స్యకారుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో అగ్ని కుల క్షత్రియ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓలేటి రాము, మత్స్యకార హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడి సాంబశివరావు, గుంటూరు జిల్లా మత్స్యకారుల సహకార సంఘం ప్రెసిడెంట్ నడకుదురు శివయ్య పాల్గొన్నారు.

జన్మభూమిలో వినతి పత్రాలు అందజేత

ప్రజాశక్తి-సత్యనారాయణపురం

43వ డివిజన్‌లోని ఎస్‌టివిఆర్ పాఠశాలలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో శాసన సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు, మహిళా శిశుసంక్షేమ శాఖ సెక్రటరీ సునీతలు గర్భిణిలకు కిట్‌లు, పంపిణీ చేశారు.

డివిజన్‌లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, డివిజన్‌లో వంద మందికి ఇంటి నెంబర్లు కేటాయించి బహిరంగపర్చాలని, దుర్గాపురం, బావాజీ పేటలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు వినతి పత్రం అందించేందుకు వేదికపై వెళ్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. సిపిఎం నాయకులు నోడల్ అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో 43వ డివిజన్ కార్యదర్శి ఎం.శివ, నగర నాయకులు ఆర్.కోటేశ్వరరావు, ఎం.పరుశురామయ్య, సిహెచ్.సాంబశివరావు, మహిళా సంఘం నాయకులు ఎస్.కె.ఆషా, ఎస్.కోటేశ్వరమ్మ, వి.తస్యవతి తదితరులు పాల్గొన్నారు. అలాగే సిఐటియు హాకర్స్ యూనియన్ తోపుడుబండ్ల సంఘం నాయకులు పి.సాంబిరెడ్డి నోడల్ అధికారికి వినతి పత్రం అందించారు. జోనల్ పద్ధతిని రద్దు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పోలీసు కేసులు ఆపాలని, వ్యాపార భద్రత కల్పించాలని కోరారు.

కొండపల్లి సత్యంకు అస్వస్థత : జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న 43వ డివిజన్ తెలుగుదేశం నాయకులు కార్పొరేటర్ అనసూయ భర్త కొండపల్లి సత్యం అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అక్కడే ఉన్న వైద్య సిబ్బంది ఆయనకు వైద్యసేవలందించారు. శాసన సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు సత్యంను పరామర్శించారు.


జన్మభూమిలో వినతి పత్రాలు అందిస్తున్న స్థానికులు

సమస్యల పరిష్కార వేదికలు జన్మభూమి సభలు

మంత్రి ఉమా మహేశ్వరరావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమా

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు పని చేయడమే జన్మభూమి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. 43వ డివిజన్ దుర్గాపురంలోని టివిఆర్ ఎంపిఎల్ స్కూల్‌లో శనివారం జన్మభూమి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికగా జన్మభూమి కార్యక్రమం నిలవాలన్నారు. సమస్యలను పరిష్కరిస్తారనే ఆశతో వచ్చే ప్రజలకు ఆసరాగా అధికారులు నిలవాలన్నారు. ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జన్మభూమి ప్రత్యేక అధికారి, ఉమెన్ అండ్ వెల్ఫేర్ విభాగం సెక్రటరీ సునీత, అసిస్టెంట్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.నరసింహమూర్తి పాల్గొని నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. 20వ డివిజన్ అరండల్‌పేటలోని అబ్దుల్ కలామ్ మున్సిపల్ ఉర్దూ స్కూల్‌లో స్థానిక కార్పొరేటర్ కోసూరు శైలజ అధ్యక్షతన జన్మభూమి జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమా పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పలువురికి రేషన్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోసూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జైబాబు

ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రజాశక్తి-గాంధీనగర్

ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేసే విధంగా చట్టం చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు ఎల్.జైబాబు ఆధ్వర్యాన రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జైబాబు మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కులాలకు అభివృద్ధి ఫలాలు నేరుగా అందిస్తున్నారని తెలిపారు. అణగారిన కులాలకు కేటాయించిన నిధులపై సిఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలని తెలిపారు. ఎపి రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ ప్రయివేట్ రంగంలో వెనుక బడిన వర్గాల వారికి అవకాశాలు లేక ఆయా కుటుంబాలు దుర్భర జీవితం గడుపుతున్నాయని చెప్పారు. విరసం ప్రతినిధి పెద్ది కృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి రాజకీయ, సామాజిక, ఆర్థిక బరోసా కల్పించాలన్నారు. కార్యక్రంలో కర్రా బుజ్జి పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు

పెన్షన్ సాధన సమితి కన్వీనర్ అశోక్ బాబు

ప్రజాశక్తి-గాంధీనగర్

కాంట్రిబ్యూషనరీ పెన్షన్ విధానం (సిపిఎస్) రద్దు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయనున్నట్లు పెన్షన్ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ పి.అశోక్ బాబు అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్‌జిఒ హోమ్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3.86 లక్షల మంది ఉద్యోగులున్నారని, అందులో 1.86 లక్షల మందికి గడిచిన 14 సంవత్సరాల్లో పింఛన్ బరోసా లేదని వివరించారు. ఈ నెల 9న పాత తాలూకా కేంద్రాల్లో జరుగనున్న ధర్నాల్లో ఏపి జెఎసి, ఏపి ఏన్‌జిఒ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఫిబ్రవరి 10న అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనుననట్లు తెలిపారు.

ఏపి జెఎసి డిమాండ్లు పరిష్కరించాలి

జులై నుంచి అమల్లోకి రానున్న 11వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని అశోక్‌బాబు తెలిపారు.



మాట్లాడుతున్న అశోక్‌బాబు

10వ పిఆర్‌సికి చెందిన 10 నెలల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, కాంట్రాక్టు ఉదోగులకు జీతాలు పెంచడానికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో ఏర్పాటు చేసిన కమిటీ జీతాలు పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపిఎన్‌జివో డిప్యూటీ జనరల్ సెక్రెటరి ఎన్.చంద్ర శేఖరరెడ్డి, యుటిఎఫ్ జనరల్ సెక్రటరి పి.బాబురెడ్డి, జెఎసి సెక్రటరీ ఎం.సాంబశివరావు, పెన్షన్ సాధన సమితి ప్రతినిధి సిఎం.దాస్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందిపై దాడి

కార్మికులకు గాయాలు పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-సత్యనారాయణపురం

కండ్రిక ప్రాంతంలో తమ ఇంటి ముందు మురుగు కాల్వలో సిల్ట్ తొలగించలేదనే కారణంతో బి.శామ్యూల్, విజయమేరీ అనే దంపతులు శానిటరీ కార్యాలయం వద్దకు వచ్చి సిబ్బందిపై దాడి చేశారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన పాయకాపురం ప్రాంతంలో సంచలనం కలిగించింది. శానిటరీ కార్యాలయంలో విధుల్లో ఉన్న సిబ్బందిపై అక్కడున్న ఇటుకరాళ్లు, చెక్కలతో దాడి చేశారు. ఈ దాడిలో మువ్వా తిరుపతమ్మ తలకు బలమైన గాయం కాగా గంటుపల్లి సూరమ్మ, మేస్త్రి కగ్గా వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె.రాంబాబు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న సిబ్బంది తిరుపతమ్మను ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అనంతరం నున్న పోలీస్‌స్టేషన్‌లో దాడిచేసిన వారిపై ఫిర్యాదు చేశారు. సిఐటియు నాయకులు బాధితులకు న్యాయం చేయాలని మున్సిపల్ అధికారులను, పోలీసులను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం.డేవిడ్, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు, స్థానిక నాయకులు బి.వెంకటరెడ్డి, సిహెచ్.నరసింహారావు, శ్రామిక మహిళా సంఘం నాయకులు శ్రీలక్ష్మి, డి.శివకుమారి పాల్గొన్నారు. పి.గౌతమ్‌రెడ్డి బాధితులను, నిందితులను కలిసి జరిగిన సంఘటన వివరాలను తెలుసుకున్నారు. నున్న పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.


పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న డేవిడ్



నగదును అప్పగిస్తున్న డ్రైవర్, పక్కనే సిఐ దుర్గారావు

ఆటో డ్రైవర్‌కు అభినందన

ప్రజాశక్తి - వన్‌టౌన్

ఆటోలో రూ. 25 వేల నగదును మరిచిపోయిన వ్యక్తి గురించి గాలించి, ఆ నగదును రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో అందజేసిన ఆటో డ్రైవర్‌ను సిఐ దుర్గారావు ప్రత్యేకంగా అభినందించారు. శనివారం సాయంత్రం వరాహలక్ష్మీ సాంబమూర్తి నగర్ నుండి కెబిఎన్ కళాశాల వద్ద ఇంటికి ఆటో మాట్లాడుకోని ఆటో దిగిన సమయంలో తనతో పాటు తీసుకువచ్చిన రూ. 25 వేలను ఆటోలో మరిచిపోవడంతో వెంటనే సంబంధిత వ్యక్తి కోసం గాలించి ఆ నగదును పోలీసు స్టేషన్‌లో ఆటోడ్రైవర్ పి.సురేష్ అప్పగించారు. దీంతో సంబంధిత వారిని సంప్రదించి పోలీసులు ఆ నగదును అప్పగించారు. అనంతరం డ్రైవర్ సురేష్‌ను అభినందించి, ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని, నగదును దొరికినా పోలీసు స్టేషన్‌లో అప్పగించిన నిజాయతీ గొప్పదని ఆయన పేర్కొన్నారు.

ముందుకు సాగని పోలవరం పనులు

బిజెపి, టిడిపి నాటకాలాడుతున్నాయ్.. పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి

ప్రజాశక్తి - గన్నవరం

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పోలవరం ఉందని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతోనే దానిని పూర్తి చేస్తారని ఆంధ్రా పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. ధవళేశ్వరం నుంచి పోలవరం పాదయాత్రను ప్రారంభించేందుకు వెళుతున్న ఆయనకు శనివారం సాయంత్రం గన్నవరంలో ఆ పార్టీ నాయకురాలు సుంకర పద్మశ్రీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. తీన్‌మూర్తి చౌక్ సెంటర్‌లోని నెహ్రు, ఇందిర, రాజీవ్ విగ్రహాలకు ఆయన పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ర ఘువీరారెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు విషయంలో బిజెపి,



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

టిడిపిలు పేరు కోసం కొట్టుకుంటున్నాయని విమర్శించారు. అది పూర్తయితేనే 13 జిల్లాలకు సాగు, తాగు నీరు పూర్తిగా అందుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు తప్ప చేతల్లో చిత్తశుద్ధిలేనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం ఇస్తున్న నిధులకు లెక్కలు చెప్పకుండా ఇష్టానుసారంగా దారి మళ్లిస్తున్నట్లుగా చెప్పారు. పోలవరాన్ని నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలనే తపన బాబుకు లేదన్నారు. కాంట్రాక్టుల పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లుగా ఆరోపించారు. పోలవరం విషయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. దానిని త్వరిత గతిన పూర్తి చే యాలని కోరుతూ పాదయాత్ర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బిజెపి, టిడిపి తీరు చూస్తుంటే 2019 నాటికి కూడా పోలవరం పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. దేశంలో మళ్లీ కాంగ్రెస్ అధికారం లోకి రావడం ఖాయమని, ఆతర్వాత పోలవరం పూర్తి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ తెలుగు దేశం పాలనపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు, లోకేష్‌బాబులు కలిసి రాష్ట్రాన్ని దోచుకుతినే పనిలో బిజీగా ఉన్నట్లుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు ధనేకులు మురళీమోహన్, కొమ్మినేని మల్లికార్జునరావు, చలమలశెట్టి రమేష్, నెక్కలపూడి వెంకటఅప్పయ్య, పాగోలు సురేష్, నర్రా సులోచన, నున్న సర్పంచి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చెంబుకు పాతర వేయండి : ఎఎంసి

ప్రజాశక్తి - గన్నవరం

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం చెంబును పాతర వేయాలని ఏఎంసి ఛైర్మన్ పొట్లూరి బసవరావు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని కేసరపల్లిలో చెంబుకు శవ యాత్ర నిర్వహించారు.పంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమైన యాత్ర గ్రామ వీధుల్లో సాగింది. చెంబు పట్టుకుని ఆరుబయటకు వెళ్ళోద్దని, రోడ్లను పాడు చేయోద్దని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని నినాదాలు చేస్తూ సాగిన ప్రదర్శన చూపరులను ఆలోచింపజేసింది. ఈసందర్భంగా బసవరావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉన్నా ఇంకా ఆ రుబయటకు వెళ్లడం చాలా బాధాకరమన్నారు. మరుగుదొడ్లు లేని వారికి ప్రభుత్వం రూ.15 వేలు సహాయం ఇస్తుందని, దానికి దాతలసహకారంతో కట్టిస్తుందన్నారు. దొడ్లున్నా రోడ్ల వెంటకు వెళ్లడం మానుకోవాలన్నారు. అనంతరం చెబును పాతి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, జనాలు పాల్గొన్నారు.



చెంబుకు శవయాత్ర చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అల్లాపురంలో చెంబు యాత్ర..

మండలంలోని అల్లాపురంలో పంచాయతీ కార్యదర్శి గంటా సాయి బాబు ఆధ్వర్యంలో చెంబు యాత్ర నిర్వహించారు. మహిళలు, గ్రామవార్డు సభ్యులు వీధుల్లో చెంబును ఊరేగించారు. ఎవ్వరూ చెంబుతో ఆరుబయటకు వెళ్లకూడదని ప్రచారం చేశారు. చెంబును తీసుకెళ్లి పాతి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సత్యవాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - కంకిపాడు

గ్రామాల్లో నిబంధనలు ఉల్లంఘించి కోడి పందేలు, పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బంది హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో జూద క్రీడలు నిర్వహించరాదని పోలీసులు మైక్ ద్వారా ప్రచారం చేశారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని గ్రామాల్లో జూద క్రీడలు, కోడి పందేలు నిర్వహించకూడదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎవరైనా ఇటువంటి క్రీడలు నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

గ్రామాల్లో మైకు ప్రచారం చేస్తున్న పోలీసులు

ఇద్దరు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - కంకిపాడు

పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని గోడవర్రు గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు పేకాట శిభిరంపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1700 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన కార్యవర్గం


ప్రజాశక్తి - కంకిపాడు

ఎస్‌టియు నూతన కార్యవర్గం ఎంపిక చేసినట్లు ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు మండవ శ్రీనివాస్‌రావు అన్నారు. కంకిపాడు ఎస్‌టియు కార్యాలయంలో శనివారం మండల నూతన కార్యవర్గం ఎన్నిక ఆ సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షులుగా పి.సురేష్‌బాబు, ప్రధానకార్యదర్శిగా పీడీ ప్రసాద్‌రావు, జిల్లా కౌన్సిలర్లుగా మండవ శ్రీనివాస్‌రావు, ఏ.విజయకుమార్, పికా సుగుణాకర్ ఎన్నికయరన్నారు. ఈ నెల 12వ తేదీన జిల్లా కార్యవర్గం ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో తిరపతిలో జరుగు రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ సభకు అందరూ పాల్గొనాలని కోరారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు.




2 కంట్రీస్ : అలంకార్, రాజ్, నీలిమ, స్వర్ణ ప్యాలెస్, రవీంద్ర సినిమాస్.
ఒక్క క్షణం : రామ్‌గోపాల్, రాఘవేంద్ర, శ్రీనివాసమహల్, కపర్థి, వెంకట స్వర్ణ ప్యాలెస్.
హలో : అన్నపూర్ణ, స్వర్ణప్యాలెస్, రాజ్‌యువరాజ్, రాజకుమారి, రవీంద్ర సినిమాస్, రామ్‌గోపాల్, శ్రీదుర్గామహాల్, బాలాజీ సినీవిల్లా శ్రీరామచంద్ర,
ఎంసిఎ : అప్సర, శైలజ, రాజ్‌యువరాజ్, జయరామ్, సౌమ, స్వాతి, రవీంద్ర సినిమాస్, వినాయక్, శ్రీవిజయలక్ష్మి(పోరంకి), వెంకటకృష్ణ, శ్రీనివాస, శ్రీవిజయలక్ష్మి (కంకిపాడు),
మాతంగి : శ్రీవెంకటేశ్వర డీలక్స్.
మంచి దొంగ : శ్రీదుర్గా కళామందిర్
సప్తగిరి ఎల్‌ఎల్‌బి : వెంకటేశ్వర ప్యాలెస్
ఉందా లేదా : వెంకటస్వర్ణ ప్యాలెస్, రాజకుమారి,
మళ్లీరావా : శకుంతల, శ్రీరామచంద్ర, శాంతి.
టెన్ : కళ్యాణ చక్రవర్తి
జ్యుమాంజి: నవరంగ్.
ఊర్వశి ఐనాక్స్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
మీరజ్ సినిమాస్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
వైస్క్రీన్: 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
పివిఆర్ సినిమాస్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
క్యాపిటల్ సినిమాస్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో,
ఎల్‌ఈపిఎల్ ఐనాక్స్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి.

కోడి గుడ్డు ధరలు



విజయవాడ	హైదరాబాద్	ప.గోదావరి
రూ.3.72	రూ.3.72	రూ.3.72
విశాఖ	**చెన్నై**	**నామకల్**
రూ.3.72	రూ.3.85	రూ.3.75

కోడి మాంసం ధరలు




రకం	స్కిన్‌లెస్	విత్ స్కిన్
బ్రాయిలర్	178.00	157.00

వాతావరణం

విజయవాడ	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
గరిష్టం	33	33	33	31	31	30	30
కనిష్టం	18	18	17	19	19	18	17

బులియన్ మార్కెట్



24 క్యారెట్లు	: 2,995 (గ్రాము)	: 29,950 (10గ్రా)
22 క్యారెట్లు	: 2,807 (గ్రాము)	: 28,070 (10గ్రా)
వెండి	: 41.62 (గ్రాము)	: 41,620

మీరే రిపోర్టర్ అయితే?

(సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు)

ప్రాంతం	నెంబరు
సిటీ ప్రతినిధి	9491454756
అర్బన్ ప్రతినిధి	9490099630
విజయవాడ	9490099652
విజయవాడ అర్బన్	9966108515
భవానీపురం	9912026686
గాంధీనగర్	9492334747
గన్నవరం	9492525256
కంకిపాడు	9030747978
గవర్నర్‌పేట	9032099986
మొఘల్రాజపురం	9492825220
సత్యనారాయణపురం	8886782790
ఇబ్రహీంపట్నం	9010945863

ప్రభుత్వాసుపత్రిలో నేడు ఓపీ వివరాలు



ప్రజాశక్తి - హెల్త్‌యూనివర్శిటీ

నగరంలోని పాత, కొత్త ప్రభుత్వాసుపత్రులలో ఉదయం 8.00 గంటల నుండి 11 గంటల వరకు ఓపి చీటీలను రోగులకు అందజేస్తారు.

కొత్త ప్రభుత్వ ఆసుపత్రి
జనరల్ మెడిసిన్ : డాక్టర్ వెంకటకృష్ణ, సాయిలక్ష్మీ, బాల నరసింహులు, డాక్టర్ శశిధర్
జనరల్ సర్జరీ : డాక్టర్ జె.సాంబశివరావు, డాక్టర్ డి.విజయలక్ష్మి
ఆర్థోపెడిక్ : డాక్టర్ అద్దేపల్లి శ్రీనివాసరావు, పవన్‌కుమార్
చర్మవ్యాధులు : డాక్టర్ సంపత్‌కుమార్, డాక్టర్ గంగాభవానీ, పూర్ణిమ, డాక్టర్ రాజగోపాల్
పాత ప్రభుత్వ ఆసుపత్రిలో ...
మానసిక వ్యాధులు : డాక్టర్ వి.రాధికారెడ్డి,
కంటి వ్యాధులు: డాక్టర్ రాజ్‌కుమార్, మాధవీలత, డాక్టర్ పిపి శాస్త్రి.
ఇఎన్‌టి విభాగం : డాక్టర్ సుధీర్‌బాబు, డాక్టర్ స్వరూప్,
పిల్లల విభాగం : డాక్టర్ ఎం.ఎ.రెహమాన్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ మురళీకృష్ణ
ప్రసూతి విభాగం : డాక్టర్ వి.ఇందిరాకుమారి, డాక్టర్ రేవతి, డాక్టర్ రత్న, డాక్టర్ కరుణావతి

రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమాటో	10	బీన్స్	22
వంకాయ	18	కాప్సికం	40
బెండ	20	చింత	24
పచ్చిమిర్చి	19	గుమ్మడి	15
కాకర	20	బూడిదగుమ్మడి	15
బీర	28	ఉసిరి	36
క్యారెట్	38	గోంగూర	50
దొండ	20	చిలగడదుంప	20
బంగాళదుంప	12	పెండలం	20
ఉల్లి	40	బొప్పాయి	22
గోరుచిక్కుళ్లు	18	వేరుశనగ	56
దోస	18	కొత్తిమీర	5
పెద్దసొర	8	పుదీనా	3
చిక్కుళ్లు	20	మామిడి	22
చామదుంప	32	అరటి	5
అల్లం	32	క్యాలీఫ్లవర్	10
వెల్లుల్లి	44	క్యాబేజీ	13
కంద	24	మునగ	8
బీట్రూట్	18	ఆకుకూరలు	5
కీరదోస	12	నిమ్మ	12

స్థానిక సిఆర్‌డిఏ కార్యాలయంలో శనివారం బిమ్ బేస్డ్ బిల్డింగ్ అప్రూవల్ సిస్టం (బిబిఎఎస్)పై సిఆర్‌డిఏ అధికారులు, ఇంజినీర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఆర్కిటెక్టులు, సాఫ్ట్‌టెక్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు.

మొదటి పేజి తరువాయి



మృతులు

ఎగసిన ఐరన్ ద్రవం

సాయంత్రం 6 గంటల వరకు వీరంతా విధుల్లో ఉంటారు. అయితే శనివారం మధ్యాహ్నం రెండు గంటలపాటు కరెంట్ కోత విధించడంతో పనికి విఘాతం కలిగింది. దీంతో ఐరన్ కరిగించే ట్యాంక్ వద్ద పనిచేసే కార్మికుల్లో ఎనిమిది మంది అదనంగా మరో రెండు గంటలు పనిలో నిమగ్నమయ్యారు. ఇంతలో ఊహించని విధంగా ఐరన్ కరిగే ట్యాంకర్‌పై ఉన్న మూత పెద్ద శబ్దంతో ఎగిసిపడడంతో మృత్యువు కార్మికులను చుట్టుముట్టింది. ఎర్రగా కాగిన ఐరన్ ద్రవం పైకి చిమ్మి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముబారక్‌పై ఎక్కువగా పడడంతో ఒళ్లంతా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. అమలాపురానికి చెందిన మరో కార్మికుడు వి.శివశంకర్‌కుమార్ (38) గొల్లపూడిలోని ఆంధ్ర ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి మరణించాడు.

రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి : రఘు

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పశ్చిమ కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. ఈ ప్రమాదానికి యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. కంపెనీపై అధికారుల పర్యవేక్షణ కనిపించడంలేదన్నారు. సిపిఎం జిల్లా నాయకులు వై.నరసింహారావు, సిఐటియు జిల్లా నాయకులు పి.వెంకటేశ్వరరావు, తాతబ్బాయి తదితరులు బాధితులను పరామర్శించారు.

క్షతగాత్రులకు కలెక్టర్ పరామర్శ

భవానీపురం : గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు కార్మికులు చనిపోయారని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. గాయపడిన ఏడుగురిని గొల్లపూడిలోని ఆంధ్రా ఆస్పత్రికి తరలించి వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. అవసరమైన పూర్తిస్థాయి వైద్య సహాయం అందించాలని వైద్యులను ఆయన ఆదేశించారు. ఈప్రమాద ఘటనపై మెజిస్ట్రేరియల్ విచారణకు జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించామని తెలిపారు. ఆస్పత్రిలో శివశంకర్‌కుమార్ (35) మృతిచెందినట్లు తెలిపారు. వి.బాబాప్రసాద్ (32), ఎం.డి.జఫార్ (55) రమేష్‌నాయక్ (45), రమేష్ (32), ఉమాశంకర్‌భరత్ (50), సత్యనారాయణ (35), మోజాహిద్ అహ్మద్ (26) గాయపడినట్లు తెలిపారు.

ఇఒపై వేటు

ఇచ్చినట్లు అనే అనుమానాలు సామాన్యులను సైతం ఆలోచనలో పడవేశాయి. డిసెంబరు 26న అర్ధరాత్రి దుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు జరిగినట్లు పాలకమండలి, అర్చకులతోపాటు ధార్మిక సంస్థలు, పీఠాధిపతులు, ప్రతిపక్ష వైసిపి నేతలు చెబుతున్నారు. ఇఒ సూర్యకుమారి తొలుత పత్రికల్లో వార్తలు చూసి తెలుసుకున్నామని ఒకసారి, తాంత్రిక పూజలు జరగలేదని మరోసారి, ఆలయంలో కేవలం అంకరణ మాత్రమే చేశారని మరోసారి చెప్పడంతో ప్రజల్లో అనుమానాలు బలపడ్డాయి. గర్భగుడిలోకి బయట వ్యక్తుల ప్రవేశం లేదు. ఇందుకు భిన్నంగా దుర్గగుడిలో జరిగిన కార్యక్రమంలో బయట వ్యక్తులు పాల్గొన్నట్లు స్పష్టమవుతోంది. ఆలయంలో జరిగిన తాంత్రిక పూజలు లోకేశ్‌కు రాజయోగం కోసం చేశారని ప్రతిపక్షపార్టీ ఆరోపణలకు దిగడంతో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. దీంతో అధికారపార్టీ మెడకు ఉచ్చు బిగిసినట్లయింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ట మసకబారింది. ఆలయ ఇఒ సూర్యకుమారి, పాలకమండలి సభ్యుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. పాలకమండలి సభ్యులను ఇఒ లెక్కచేయడం లేదని పలు సందర్భాల్లో బహిర్గతమైంది.

9 నుండి ధార్మిక సంస్థల నిరసనలు

దుర్గగుడిలో జరిగిన తాంత్రిక పూజలు మంత్రి లోకేశ్‌కు రాజయోగం కోసం చేశారా? లేక ఇఒ సూర్యకుమారి ఇటీవల కాలంలో పాలకమండలి నుండి ఎదుర్కొంటున్న సమస్యల నుండి గట్టెక్కేందుకు ప్రత్యేకంగా పూజలు చేయించారా అనే విషయం వెలుగులోకి రావాలంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ చేయించాలని కోరుతూ ఈనెల 9 నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ధార్మిక సంస్థలు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ నిరసనలు ఈనెల 13వ తేదీ వరకు కొనసాగించాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

10 నుండి సంక్రాంతి సంబరాలు

నగరంలోని 125 సెంటర్లలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ ప్రతినిధి

ఈనెల 10 నుండి 15వ తేదీ వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాల పేరుతో ఆటల పోటీలు నిర్వహించనున్నామని ఆయా సంఘాల నాయకులు తెలిపారు. నగరంలోని 125 సెంటర్లలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి కె.సరోజ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు టి.రాకేష్, సిఐటియు నాయకులు కె.దుర్గారావు మాట్లాడుతూ ఆటల పోటీల వివరాలను తెలిపారు. వన్‌టౌన్‌లో క్రికెట్ టోర్నమెంట్, సింగ్‌నగర్‌లో షటిల్ టోర్నమెంట్, పటమటలో క్రికెట్ టోర్నమెంట్, మ్యూజికల్ చైర్స్, కుండకొట్టుడు, లెమన్ స్పూన్, బంతి విసురుట, షాట్‌పుట్, స్లో సైక్లింగ్, బ్రేక్‌వాక్ వంటి పలు రకాల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం వీధికొక బారు, మద్యం షాపులను పెట్టిందని, ప్రజా పతినిధులు కోడిపందేలు, జూదం పేరుతో కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసే పరిస్థితిని కల్పిస్తున్నారని విమర్శించారు. మద్యం, పందేలు, జూదం వంటి దురలవాట్లు సమాజంలో వ్యాప్తి చెందకుండా ఉంచేందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సరోజ

బిబిఎఎస్ విధానంపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ ప్రతినిధి

స్థానిక సిఆర్‌డిఏ కార్యాలయంలో శనివారం బిమ్ బేస్డ్ బిల్డింగ్ అప్రూవల్ సిస్టం (బిబిఎఎస్)పై సిఆర్‌డిఏ అధికారులు, ఇంజినీర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఆర్కిటెక్టులు, సాఫ్ట్‌టెక్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాజధాని పరిధిలోని ఎల్పీఎస్ లే అవుట్లలో నిర్మించనున్న భవనాలకు బిబిఎఎస్ విధానంలో ఆన్‌లైన్‌లోనే అనుమతులు ఇస్తామన్నారు. రివెట్ (ఆర్ఐబిఇటి) సాఫ్టవేర్‌లు తయారు చేసిన ప్లాన్ 3డీ మోడల్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అప్‌లోడింగ్ విధానాన్ని సాఫ్ట్‌టెక్ ప్రతినిధులు సవివరంగా తెలియజేశారు. ఈ విధానంలో సమగ్రంగా ప్లాన్‌తయారు చేసి అప్‌లోడ్ చేస్తే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం అధికారులు దానిని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఏ సీనియర్ ప్లానింగ్ ఆఫీసరు జి.నాగేశ్వరరావు, జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్లు చిట్టేల మధుసూదనరావు, టి.నరేంద్రనాధ్‌రెడ్డి, అసిస్టెంట్ ప్లానర్ ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనుమతిలేని నిర్మాణాలు నిలిపివేత



భవన నిర్మాణాలు నిలిపివేస్తున్న సిఆర్‌డిఏ అధికారులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ ప్రతినిధి

సిఆర్‌డిఏ కమిషనరు శ్రీధర్ ఆదేశాల మేరకు పెనమలూరు మండలం యనమలకుదురులో అనుమతులు లేకుండా నిర్మించిన నాలుగు భవనాలను శనివారం అధికారులు అడ్డుకున్నారు. అగ్రికల్చర్ జోన్‌లో నిర్మాణాలు చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. అనుమతి లేకుండా నిర్మానాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు తీసుకుని మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఏ జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ గుమ్మడి ప్రసాదరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టరు శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

జన్మభూమిలో అరెస్టులకు నిరసనగా ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ ప్రతినిధి

జన్మభూమిలో సమస్య గురించి అడిగిన వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. వాంబేకాలనీ 56వ డివిజన్ స్కూల్ సెంటరులో జరిగిన ఈ ధర్నాలో సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎస్‌కె.మహబూబ్ సుభానీ మాట్లాడుతూ జన్మభూమిలో స్థానిక సమస్యలపై ప్రశ్నించినందుకు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.పీరూ సాహెబ్, టి.విజయలక్ష్మి, కె.ఈశ్వరయ్య, ఎం.ప్రభుదాస్, డి.కోటయ్య, ఎస్‌కె.ఇబ్రహీమ్, విక్రమ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో పశు పోషణ చేస్తే లాభం

ప్రజాశక్తి - గన్నవరం

తక్కువ ఖర్చుతో పశు పోషణ చేస్తే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని పశుపోషణ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్. వెంకటశేషయ్య తెలిపారు. శనివారం మండలంలోని కేసరపల్లి ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల మీటింగ్ హాలులో విజయ పాలకేంద్రం ఆద్వర్యంలో బిబిగూడెం రైతులకు 'తక్కువ ఖర్చుతో పశుపోషణ'పై శిక్షణ శిభిరం నిర్వహించారు. దీనికి ఆ గ్రామ సర్పంచ్, పాల సేకరణ కేంద్రం నిర్వాహకులు తమ్మిశెట్టి రఘుబాబు అధ్యక్షత వహించారు. శేషయ్య మాట్లాడుతూ పశుపోషణలో పెట్టుబడులు పెరగడంతో పాటు పాల ధరలు, ఉత్పత్తి తక్కువగా ఉండటం వల్ల పోషకులు ఆర్థికంగా నష్ట పోతున్నట్లు పరిశీలనలో తెలిందన్నారు. పాల ఉత్పత్తిని పెంచుకోడానికి మేలు జాతి పశువులను ఎంపిక చేసుకోవాలన్నారు. పచ్చగడ్డి క్షే త్రాలను పెంచుకుంటే గ్రాసం తక్కువకు వస్తుందన్నారు. సాగు చేసేపొలాల్లో వరిగడ్డిని దాచుకుంటే గడ్డి కొరతను అదిగమించవచ్చని తెలిపారు. పశువులకు గడ్డిని ముక్కులు చేసి వేస్తే వృదా లేకుండా ఉంటుందని వివరించారు. కృత్రిమ దాణా తయారు చేసుకుంటే మరింత మంచిదన్నారు. పశువుల్లో వచ్చే రోగాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ్మిశెట్టి రఘుబాబు మాట్లాడుతూ వెన్నశాతం అధికంగా ఉంటే లీటరు రూ.58 వరకు విజయ డైరీ చెల్లిస్తుందన్నారు. ఆధునిక పద్దతుల పట్ల ఆకళింపు పెంచుకుని పశు పోషణ చేపట్టాలని రైతులకు సూచించారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి - గన్నవరం

ఇష్టపడి చదివితే టెన్త్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించడం చాలు సులభమని ఆర్‌జెడి దేవానందరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఇంకా యాభై రోజుల సమయం ఉందని, పక్కా ప్రణాళికతో చదువుకుంటే విజయం మీదు అవుతుందన్నారు. 10/10 పాయింట్లు సాధించిన వారికి ట్రిపుల్ ఐటి, కార్పోరేట్ కాలేజీల్లో ఉచితంగా సీట్లు లభిస్తాయన్నారు. పాలిటెక్నిక్, బిఇడి వంటి కోర్సుల్లోనూ సీట్లు సంపాందించడానికి వీలుంటుందన్నారు. బట్టి విధానంవద్దని సృజనాత్మక ఆలోచనతో చదువుకోవాలని పిల్లలకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నన్ని వసతులు ఏ ప్రవేటు స్కూలులో నూ లేవని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తే భవిష్యత్తుకు మార్గం ప్రభుత్వం చూపిస్తుందన్నారు. తానూ ప్రభుత్వ స్కూలులో చదువుకునే ఈస్థాయికి చేరినట్లు గుర్తు చేశారు. జిల్లా స్థాయి సైన్సు ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల హెచ్‌ఎం,ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు శేఖర్, చంద్రశేఖర్, ఏసుబాబు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అగ్రగామి కృష్ణాజిల్లా అని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. స్థానిక 19వ వార్డు ప్రభుత్వ రాంజీ హైస్కూల్ ఆవరణలోనిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీచేశారు.

అన్ని రంగాల్లో కృష్ణాజిల్లా అగ్రగామి : యనమల



ప్రజాశక్తి - మచిలీపట్నం

అన్ని రంగాల్లో అగ్రగామి కృష్ణాజిల్లా అని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. స్థానిక 19వ వార్డు ప్రభుత్వ రాంజీ హైస్కూల్ ఆవరణలోనిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో వ్యవసాయరంగం వృద్ధిలో నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. జిల్లాను నెంబర్‌వన్ స్థానంలో నిలపడానికి కృషిచేసిన కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధికి ముడ ఏర్పాటుతో పాటు త్వరలో పోర్టు పనులు ప్రారంభం కావడం పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఆనాడు కీర్తిశేషులు ఎన్‌టిఆర్ మహిళలకు రాజకీయాల్లో మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు కల్పించడంతో నేడు మహిళలు జిల్లా, మండల పరిషత్ చైర్మన్లు, అధ్యక్షులు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లుగా ఎన్నిక అవుతున్నారన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా సంఘాలకు రూ.10 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. దీనిలో రూ.7300 కోట్లు డ్వాక్రా సంఘాలకు పంపిణీచేయగా రూ.700 కోట్లు వడ్డీ నిమిత్తం ఇవ్వనున్నామన్నారు. మరో రూ.2000 కోట్లు త్వరలో డ్వాక్రా సంఘాలకు అందించనున్నట్లు తెలిపారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలందరూ సంపాదనపరులు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. ంా ష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మార్చిలో బందరు పోర్టు నిర్మాణ పనులు ప్రారంభమౌతాయని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బందరు నియోజకవర్గంలో 2.60 లక్షల జనాభాలో పది శాతం మంది 24 వేల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. గృహనిర్మాణానికి సంబంధించి 2200 గృహాలు నిర్మించామని, పట్టణంలో 50 ఎకరాల్లో జీప్లస్-3 తరహాలో 6400 ఇళ్లకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. హిజ్రాలను ప్రత్యేకంగా గుర్తించి పింఛన్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో ప్రకటించారన్నారు. పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడారు. తొలుత మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపి కొనకళ్ల నారాయణరావు రాంజీరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ కె.విజయ, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, ఎఎంసి చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, కమిషనర్ ఎం.జస్వంతరావు, స్పెషల్ ఆఫీసర్ పి.వి.రమేష్‌కుమార్, కౌన్సిలర్ బేబి సరోజిని, కొండ్రు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో జిల్లాకు మొదటి ర్యాంక్ : కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్

జన్మభూమి నిర్వహణ తదితర అంశాలలో ఓవరాల్‌గా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మొదటి ర్యాంకు లభించిందని జిల్లాకలెక్టర్ బి.లక్ష్మీకాంతం వెల్లడించారు. శనివారం కలెక్టర్ బంగ్లా నుండి జిల్లా అధికారులతో



టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మభూమిలో ఇప్పటివరకు 67 వేలు అర్జీలు వచ్చాయని, వీటిని మీకోసంలో 47 వేలు అప్‌లోడ్ చేసినప్పటికీ ఉప యోగం లేకుండాపోయిందని రియల్‌టైమ్ గవర్నెన్స్ వెబ్‌సైట్‌లో కేవలం 16 వేలు మాత్రమే అప్‌లోడ్ చేయడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఈ అంశం లేవనెత్తారన్నారు. దీనిపై గంటగంటకు సమీక్షిస్తున్నామన్నారు. విజయవాడ కార్పొరేషన్‌కు సంబంధించి 7000 పిటీషన్లు అప్‌లోడ్ కావాల్సి ఉందని, వేగం పెంచాలన్నారు. అప్‌లోడ్ చేయడానికి మొబైల్ యాప్ బాగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికేతర అంశాల్లో పాతవి 4200 గ్రీవెన్స్ ఆదివారంలోగా పరిష్కారం చేయాలన్నారు.


జన్మభూమిలో 9 అంశాలను నాలుగు ర్యాంకులు సాధించామన్నారు. ఆరోగ్యం-ఆనందం, జన్మభూమి-మాఊరు అంశాల్లో మొదటిస్థానం, విద్య-వికాసం రెండోస్థానం, సాధికార మిత్ర 7వ స్థానం పొందామని, ఓవరాల్‌గా మొదటి ర్యాంకు వచ్చిందన్నారు. ఇందుకోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ, కృత్తివెన్ను మండలం గరికిపూడి గ్రామ ప్రత్యేకాధికారికి అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. సరిగా అప్‌లోడ్ చేయని వారికి షోకాజ్ నోటీసులు ఇస్తున్నామన్నారు.

జన్మభూమి యాక్టివిటీ-ఎ, బి ప్రొఫార్మాలు గ్రామసభ పూర్తికాగానే రియల్‌టైమ్‌లో అప్‌లోడ్ చేయాలని కంప్యూటర్ నిపుణులను వెంటదీసుకొని వెళ్లాలని సూచించారు. తొలుత జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 360 ఎకరాల్లో చంద్రన్న ఆప్కాబ్ రైతుల క్షేత్రాలు అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని, మత్స్యరంగంలో అత్యధిక తలసరి ఆదాయం లభిస్తుందని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ బి.ఆర్.అంబేద్కర్, ఆర్‌డిఒ జె.ఉదయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, సిపిఒ జగన్మోహనరావు, డిఇఒ శర్మ పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీ తిరుపతమ్మ రంగుల మహోత్సవాలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాలు ఈ నెల ఎనిమిదోతేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఏర్పాట్లను ఇప్పటికే ఆలయ అధికారులు, వివిధ శాఖాధికారులు పూర్తిచేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అమ్మవారి రంగుల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీగోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారితో సహా పరివార దేవతా మూర్తులు రంగుల మహోత్సవం నిమిత్తం పెనుగంచిప్రోలు నుంచి జగ్గయ్యపేటకు భారీ ఊరేగింపుతో వెళ్తాయి. జగ్గయ్యపేటకు చేరుకున్న దేవతా మూర్తులకు ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన నకాసి కుటుంబం వారు రంగుల మహోత్సవం నిర్వహిస్తూ ఉంటారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు, భక్తులు తరలివస్తారు. సోమవారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారు పరివార దేవతామూర్తులు రంగుల మహోత్సవం నిమిత్తం ఉదయం 6:24 గంటలకు అమ్మవారి ఆలయం వద్ద నుంచి భారీ ఊరేగింపుగా బయలుదేరుతారు. గ్రామానికి చెందిన రజకులు ఈ విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో శిరస్సుపై ఉంచుకుని డముకులు, మేళతాళాలు, వివిధ నృత్యకళా ప్రదర్శనల నడుమ ఉత్సవం ప్రారంభమవుతుంది. అమ్మవారి ఆలయం వద్ద నుంచి ప్రారంభైన ఈ ఉత్సవం మధ్యాహ్నం 3 గంటల సమయానికి పడమటి బజారులో ఉన్న అమ్మవారి రంగుల మండపం వద్దకు చేరుకుంటాయి. ఇప్పటికే అధికారులు అమ్మవారి రంగుల మండపంలో వివిధ రంగులతో విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. రంగుల మంటపం వద్దకు చేరుకున్న అమ్మవారిని పరివార దేవతా మూర్తులకు ప్రత్యేకమైన పూజలు, అలంకరణలు నిర్వహించిన అనంతరం రాత్రి తొమ్మిది గంటలకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడిన గ్రామానికి చెందిన రైతుల 11 ఎడ్లబళ్ళపై దేవతా మూర్తుల విగ్రహాలను ఉంచుతారు. లాటరీ పద్ధతిలో ఎంపికైన 11 మంది రైతులు వారి వారి ఎద్దుల బళ్ళను గజమాలలతో, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించుకుని రంగుల మండపం వద్దకు చేరుకుంటారు. వరుస క్రమంలో ఉంచిన 11 ఎడ్ల బళ్ళపై అమ్మవారితో సహా పరివార దేవతా మూర్తులను ఒకొక్క బండిపై ఉంచి ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఉత్సవం రాత్రి 12 గంటలకు మక్కపేట గ్రామానికి చేరుకుంటాయి. చిల్లకల్లు మీదుగా మంగళవారం ఉదయం 8 గంటలకు అమ్మవారు, పరివార దేవతా మూర్తులు జగ్గయ్యపేట రంగుల మంటపం వద్దకు చేరుకుంటారు. ఈ గ్రామాలకు వెళ్లే సమయంలో భక్తులు అమ్మవారి ఎద్దుల బళ్ళకు అడుగడుగునా వార్లు పోసి కొబ్బరికాయలు కొడుతూ వారి వారి మొక్కుబడులు చెల్లించుకుంటూ ఉంటారు. అలా రంగుల మహోత్సవం నిమిత్తం జగ్గయ్యపేటకు చేరిన అమ్మవారు 20 రోజుల అనంతరం 29న ఉదయం 6:02 గంటలకు రంగుల మహోత్సవం పూర్తి చేసుకుని ప్రత్యేక పూజల అనంతరం మళ్లీ తిరుగుప్రయాణం ప్రారంభమవుతుంది. జగ్గయ్యపేట పట్టణం నుంచి చిల్లకల్లు, వత్సవాయి మండలం భీమవరం మీదుగా లింగగూడెం గ్రామానికి పల్లకీలు చేరుకుంటాయి. లింగగూడెం గ్రామానికి చేరుకున్న పల్లకీలు రాత్రి 10 గంటలకు ఊరేగింపుగా పెనుగంచిప్రోలు అమ్మవారి రంగుల మంటపం వద్దకు చేరుకుంటాయి. ఈ రంగుల మంటపం వద్ద వివిధ రకాల క్రతువులు నిర్వహించిన అనంతరం అమ్మవారు పరివార దేవతా మూర్తులకు ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి రథంపై అమ్మవారిని ఉంచి ఊరేగింపుగా బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయానికి చేరుకుంటాయి. బుధవారం మాఘ శుద్ధపౌర్ణమి సంపూర్ణ చంద్రగహణం కావడంతో ఉదయం 11 గంటలకు అన్ని దేవాలయాలను మూసివేసి (కవాటబంధనం) అదే రోజు రాత్రి పది గంటలకు ఆలయ సంప్రోక్షణ నిర్వహిస్తారు. ఫిబ్రవరి ఒకటో తేదీన మాఘశుద్ధ పాఢ్యమి ఉదయం 6:06 గంటలకు అఖండ జ్యోతి స్థాపన, హోమగుండం ప్రజ్వలన జరుగుతాయి. అదేరోజు ఉదయం 8:16 గంటలకు అమ్మవారి దీక్షా స్వాముల తిరుముడి సమర్పన, దీక్షా స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభం, రాత్రి 9:31 గంటలకు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది.



పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ ఆలయం



ఉషారామలో తెలుగమ్మాయి విజేతలకు బహుమతులు అందజేస్తున్న చైర్మన్ రామబ్రహ్మం తదితరులు



బలవంతపు వసూళ్లు నిలిపివేయాలి

గన్నవరం : అక్రమంగా డెల్టా షుగర్ కర్మాగారాన్ని మూసేయడమే కాకుండా బలవంతంగా రైతుల నుంచి బాకీ వసూళ్లకు పూనుకోవడం దుర్మార్గమని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డిఎస్.ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చెరకు సాగు సమయంలో ప్రోత్సాకాలుగా అందించిన ఎరువులు, పురుగుమందులు, ఇతర వనరుల ఖరీదును రైతుల అగీకారం లేకుండా బలవంతంగా వసూలు చేయాలని కేన్ కమీషనర్ ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. ఫ్యాక్టరీని మూసి వేయవద్దని రైతులు, రాజకీయ పక్షాలు, రైతు సంఘాలు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపినా యాజమాన్యం గానీ, ప్రభుత్వం గానీ పట్టించుకోలేదన్నారు. కర్మాగారం మూసేయకుండా అడ్డుపడలేని కేన్ కమీషనర్ బకాయిల వసూళ్లకు ఆసక్తి చూపడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. యాజమాన్యంతో కుమ్మకై ఈవిధమైన చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులతో చర్చించినపుడు బకాయిలు మినహాయింపు ప్రస్తావనే రాలేదని, ఒక సందర్భంలో బకాయిలు అడగమనే మాట చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ విషయంమర్చిపోయి చెరకు లోలిన సొమ్ములో బకాయిలు మినహాయించాలనిచెప్పడం సరికాదన్నారు. యాజమాన్యం తన తీరు మార్చుకోకుంటే రైతులతో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దీనిపై జోక్యం చేసుకుని యాజమాన్య తీరును నియంత్రించాలని కోరారు. రైతుల ఎవ్వరూ బకాయిలు కట్టోదని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఆవుటపల్లి సుబ్బారావు, సురగాని సాంబశివరావు పాల్గొన్నారు.

ముగిసిన ఉషారామ యువర్‌ఫెస్ట్

ఉంగుటూరు : విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం గల వ్యక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువజనోత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. కళాశాలలో రెండురోజులుగా జరిగిన యువర్‌ఫెస్ట్-2018 శనివారంతో ముగిసింది.విజేతలకు బహుమతులు చైర్మన్ చేతులు మీదుగా అందజేశారు.ఉషారామ ఐటి విద్యార్థి మహ్మద్ ఖుద్దూస్ ప్రతిష్టాత్మకమైన ఇంజనీర్‌కా మహాసంగ్రామ్ విజేతగా నిలిచి రూ.50వేలు బహుమతి అందుకున్నాడు. రెండో బహుమతి రూ.25 వేలు విగ్నేష్ అందుకోగా, ధనేకుల కళాశాలకు చెందిన జాహ్నవి రూ.15వేలు గెలుచుకున్నారు. యువకులలో సమగ్ర వ్యక్తిత్వ సౌందర్యం కోసం నిర్వహించిన మిస్టర్ ఫర్‌ఫెక్ట్ విజేతగా వికాస్ కళాశాలకు చెందిన బి.దివ్యరాజా గెలుచుకున్నాడు. స్పాట్ ఫొటోగ్రఫీ పోటీలలో గుడివాడ వికెఆర్ అండ్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎ.వెంకట్,పాటల పోటీలలో ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బి.జి విక్రాంత్,అమృతసాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎ.ఐశ్వర్య,తెలుగువెలుగు పోటీలలో షేక్ సుహేల్,షార్ట్ ఫిల్మం పోటీలలో ఉషారామకు చెందిన ఎం.వెంకటసాయికుమార్ విజేతలుగా నిలిచారు.డాన్స్ పోటీలలో ఆంధ్ర లయోలా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పి.కృష్ణమూర్తి,ఉషారామకు చెందిన బి.సాయిలక్ష్మీలు విజేతలుగా నిలిచారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలుగమ్మాయి పోటీలలో వి.మానస మొదటి బహుమతి,ఎ.నిత్యసహస్ర రెండో బహుమతి,పి.మానుష మూడో బహుమతి గెలుచుకున్నారు.డాక్టర్ రావెళ్ళ లక్ష్మీ ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా విచ్చేశారు.

ప్రజాశక్తి
విజయవాడ
ఆదివారం 7
జనవరి 2018





బుక్‌స్టాల్‌లో పుస్తకాలను పరిశీలిస్తున్న యువత

పుస్తక మహోత్సవ్‌లో నేడు...

పుస్తక ప్రదర్శనలో ఆదివారం సాయంత్రం జరిగే కార్యక్రమాల వివరాలు.

- మధ్యాహ్నం 3 గంటలకు పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సి.వి. సాహిత్య వేదికపై నవల - విమర్శ సాహిత్య కార్యక్రమం.
- సాయంత్రం 6 గంటలకు సి.వి. సాహిత్య వేదికపై దేవీప్రసాద్ చటోపాధ్యాయ శత జయంతి సభ.
- సాయంత్రం 7 గంటలకు ప్రజాశక్తి బుక్‌హౌస్ వారి పుస్తకాల ఆవిష్కరణ.
- రాత్రి 8 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని సి.వి. సాహిత్య వేదికపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పుస్తకాల ఆవిష్కరణ.
- సాయంత్రం 6 గంటలకు అబ్దుల్ కలామ్ ప్రతిభా వేతికపై నన్ను ప్రభావితం చేసిన పుస్తకం అనే అంశంపై సదస్సు.

'తెలుగు పెద్దలు' పుస్తకానికి ఆదరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో మల్లాది వారి తెలుగు పెద్దలు పుస్తకం పలువురు ప్రముఖులతో పాటు యువతీ, యువకులను ఆకర్షిస్తోంది. తెలుగు పెద్దల పుస్తకంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ మల్లాది కృష్ణానంద్ మన అధ్యాత్మికతకు, సాహిత్యానికి, సంస్కృతి, సంప్రదాయాలకు, రాజకీయ వారసత్వానికి పేరెన్నికగన్న 41 మంది తెలుగు ప్రముఖుల జీవితాలను ఆవిష్కరించారు. నాటి నుంచి నేటి తరం వరకు గల తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను సవివరంగా ప్రస్తుత తరాల వారికి ఈ పుస్తకం ద్వారా అందించడం జరిగింది. తెలుగు భాషలో ఇలాంటి పుస్తకాలు రావడం చాలా అరుదుగా భావించొచ్చు. 2012లో డాక్టర్ మల్లాది కృష్ణానంద్ తన తొలి రచన మన తెలుగు పెద్దలులో 125 మంది తెలుగు ప్రముఖుల వ్యవహారశైలి, వారి సంస్కృతి, సంప్రదాయాల పట్ల అనుసరించిన పద్ధతులను అక్షర రూపంలో మలిచి తెలుగు ప్రజలకు అందించారు. తన రెండో రచన చరితార్థులు తెలుగు పెద్దలు పుస్తకంలో 116 మంది తెలుగు ప్రముఖుల విశేషాలను అందించారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తరువాత ఉన్న రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక గురువులు, సాహితీవేత్తలు, శాస్త్రవేత్తలు, జర్నలిస్టులు తదితరుల గురించి సోదాహరంగా ఇందులో వివరించడం జరిగింది. రచయిత అభిప్రాయంలో తెలుగు పెద్దలు పుస్తకంతో తెలుగు భాషలో మన తెలుగువారి గురించి రాయడం చాలా ఆత్మసంతృప్తినిచ్చిందని, భవిష్యత్ తరాలకు మన నాయకుల గొప్పతనాన్ని అందించడానికి ఇలాంటి ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు ఇలాంటి పుస్తకాలు ఇంగ్లీష్, హిందీ మాధ్యమాలలోనే లభ్యమయ్యేవని, తెలుగులో మన తెలుగు పెద్దలు రచనతో ఆ గ్యాప్‌ను పూరించడం జరిగిందని తెలిపారు. అనాటి వ్యక్తుల జీవిత విశేషాలు తెలుసుకోవడం వల్ల నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. వివిధ పోటీ పరీక్షలకు చదువుకునే అభ్యర్థులకు తెలుగు పెద్దల పుస్తకం చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ రెండో రచన చేయడంలో ఈ చిన్న ప్రయత్నం తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను తెలుగు వారికి అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.



పుస్తక ప్రదర్శనలో కాలేజీ విద్యార్థినులు

చాగంటి కోటేశ్వరరావు పుస్తకావిష్కరణ

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో జరుగుతున్న పుస్తక మహోత్సవ్‌లో భాగంగా శనివారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు రచించిన శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం పుస్తకావిష్కరణ జరిగింది. పుస్తకాని శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంచుకోవాలన్నారు. ప్రజలకు మనసు ప్రశాంతంగా ఉండేందుకు చాగంటి కోటేశ్వరరావు అనేక రచనలు పుస్తకాల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. అనంతరం చాగంటి సోమయాజుల ప్రవచనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమెస్కో బుక్ సెంటర్ అధినేత విజయకుమార్, పులువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో ఉన్న పుస్తకాలు

ఐరన్ కాస్టింగ్ కంపెనీలో ప్రమాదంపై విచారణ

సూరంపల్లిలో చోటుచేసుకున్న ఘటన
ఒక్కసారిగా పేలిన బాయిలర్
ఇద్దరు మృతి
మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం
క్షతగాత్రులకు ఆంధ్రా ఆస్పత్రిలో చికిత్స
కలెక్టర్ లక్ష్మీకాంతం, మంత్రి దేవినేని పరామర్శ

ప్రజాశక్తి- భవానీపురం

గన్నవరంలోని సూరంపల్లిలో శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఐరన్ కాస్టింగ్ కంపెనీలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో ఇద్దరు కార్మికులు చనిపోగా, ఏడుగురు క్షతగాత్రులు గొల్లపూడిలోని ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం వద్ద డిఎస్ఎకె లిమిటెడ్‌లో ఫర్నేస్‌లో 1400 డిగ్రీల ఉష్ణోగ్రత (హీట్)తో మండుతున్న ఐరన్ ఫర్నేస్ బాయిలర్ పేలడంతో ఐరన్ ముక్కలు కార్మికులపై పడటంతో తొమ్మిదికి గాయాలయ్యాయి. ఈ సంఘటనలో ముబారక్ అనే కార్మికుడు మృత్యువాత పడ్డాడు. మిగతా ఎనిమిది మంది కార్మికులను గొల్లపూడిలోని ఆంధ్రా ఆసుపత్రికి తరలిస్తుండగా పొద్దేకు శివశంకర కుమార్ (40) మార్గ మధ్యలో చనిపోయాడు. సత్యనారాయణ (40), ముజాయిద్ అహ్మద్ (35)లు 80 శాతం ఒళ్లు కాలిపోయి ప్రమాద పరిస్థితిలో ఉన్నారు. ఎండి జఫార్ (55), రమేష్ నాయక్ (ఒరిస్సా) 45, ఉమాశంకర్ భరత్ (బీహార్) 50, రమేష్ (ఒరిస్సా) 40, వి.బాబూ ప్రసాద్ (అమలాపురం) 32లు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే గొల్లపూడి ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలెక్టర్ లక్ష్మీకాంతం, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులు పరామర్శించి బాధిత కటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ సూరంపల్లిలో జరిగిన ఘటన దురదృష్టకరమని, ఇందులో ఇద్దరు కార్మికులు చనిపోయారని, క్షతగాత్రులైన ఏడుగురికి ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందిస్తున్నామని, ప్రభుత్వ పరంగా అవసరమైన పూర్తిస్థాయి వైద్య సహాయాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రమాద ఘటనపై జాయింట్ కలెక్టర్‌ను మెజిస్ట్రేరియల్ విచారణకు ఆదేశించామని వారు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, సంబంధిత ఫ్యాక్టరీస్ అధికారులు దీనిపై విచారణ చేపట్టినట్లు చెప్పారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో గొల్లపూడి ఆంధ్రా ఆసుపత్రిని మేజిస్ట్రేట్ విజయలక్ష్మి క్షతగాత్రులను పరిమర్శించి వాంగ్మూలం రికార్డు చేసుకున్నారు.




క్షతగాత్రులను పరామర్శస్తున్న కలెక్టర్



బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న సిపిఎం నాయకులు

ఆంధ్రా ఆసుపత్రిలో మృతుడి భార్యను పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి రఘు


సూరంపల్లిలోని డిఎస్ఎకె ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.నరసింహారావు, సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు పి.వెంకటేశ్వరరావులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందిన పొద్దేకు శివశంకర కుమార్ మృతదేహాన్ని సందర్శించారు. ఆమె భార్య పొద్దేకు కనకదుర్గ, కుమార్తె యక్షిత, కుమారుడు వేణులను పరామర్శించి ఓదార్చారు. బాధితులకు సిపిఎం అండగా ఉండి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు.



సత్యనారాయణ



ముజాయిద్ అహ్మద్



రమేష్



ఎం.డి.జఫార్



రమేష్ నాయక్



బాబూ ప్రసాద్

అదరగొట్టిన క్యాట్ ఫ్యాషన్ షో

తొలిసారిగా పివిపిలో ప్రదర్శన
ట్రెడిషనల్ డ్రెస్, టై, సాక్స్‌తో ఆకట్టుకున్న క్యాట్స్





ప్రదర్శనలో ఉంచిన క్యాట్‌లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

క్యాట్ (పిల్లి) ఎదురువస్తే మంచిదికాదు.. అపశకుణం... అంటూ ఉంటూరు. పెట్స్‌లో ఒకటైన క్యాట్‌తో తొలిసారిగా ఎమ్.జి.రోడ్డులోని వివిపి మాల్ అధినేతలు క్యాట్ ఫ్యాషన్ షో శనివారం నిర్వహించారు. పెంచుకుంటున్న పిల్లులకు అందమైన దుస్తులు, టై, జ్యూయలరీ, సాక్స్ వంటివి అలంకరించి ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. డి.జె. పెర్షియన్, మిశ్ర పెర్షియన్, కిత్తేన్స్, పెర్షియన్, పెర్షియన్ (పురుషు), బ్రౌనీ, టర్కిష్ (స్త్రీ), స్నూఫీ, రోజీ, పారు వంటివి బ్రౌన్, వైట్, బ్లాక్, క్రీమ్, మల్టీకలర్స్‌లో ఉన్న 6 నెలల నుండి 6 సంవత్సరాలు ఉన్న వంటి జాతీ పిల్లులు ఉన్నాయి. పిల్లులను చూసిన వారందరికి ఇవి క్యాట్సా లేకా డాగ్స్ అనా సందేహం వచ్చింది. ప్రదర్శనలో పాల్గొనటానికి వచ్చిన వారందరూ పిల్లులతో కలిసి సెల్ఫీ దిగారు. ఈ సంద్భంగా మాల్ మేనేజర్ అజయ్ బాబు మాట్లాడుతూ నగర ప్రజలను ఎదో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేందుకు తొలిసారిగా క్యాట్‌షో నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఫ్యాషన్ క్యాట్, బెస్ట్ ఫ్యాషన్ పెట్, విశేషంగా ఉన్న పిల్లికి ట్రోఫీలను అందజేసారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతులుగా మాజీ కార్పొరేటర్ రామాయనపు నిర్మలా శ్రీనివాసు, రైటర్ అండ్ కాస్టోటాలజిస్ట్, కర్ణాటక రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మాన్నెం సింధూ మాధురి, మాజీ జెడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ తాతినేని



పద్మావతి, మాజీ కార్పొరేటర్ వై. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో యువ కెరటాలు దృశ్య మాలిక



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్పీకర్ కోడెల, మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర,ఎంపి కొనకళ్ల నారాయణరావు



పావురాలను ఎగరేస్తూ..



మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

జిఎస్‌టి వంటి నూతన పన్ను విధానాన్ని ఆహ్వానించినప్పుడే దేశంలో అభ్యున్నతి సాధ్యమవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కెబిఎన్ కళాశాలలో జిఎస్‌టిపై సదస్సు జరిగింది. శనివారం జరిగిన ముగింపు సభలో యుజిసి సహాయ కార్యదర్శి షకీల్ ఆహ్మద్ మాట్లాడుతూ దేశంలో పన్నులు ప్రారంభం నాటి నుండి నేటి వరకు వచ్చిన మార్పులను వివరించారు.

నేడు 26, 33 డివిజన్లలో జన్మభూమి

ప్రజాశక్తి - భవానీపురం

స్థానిక గట్టు వెనుక ప్రాంతంలోని 26, 33 డివిజన్లలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు 26వ డివిజన్‌లోని షాదీఖాన, మధ్యాహ్నం 12 గంటలకు 33వ డివిజన్ విద్యాధరపురం మర్రిచెట్టు సెంటర్ నందు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పాల్గొంటారని తెలిపారు. జన్మభూమిలో స్థానిక ప్రజలు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

టిడిపి సమన్వయ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - భవానీపురం

స్థానిక 26వ డివిజన్ విద్యాధరపురం, నాలుగు స్తంభాల సెంటర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో టిడిపి సమన్వయ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా గత నెలలో డివిజన్‌లో జరిగిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అనంతరం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సురభి బాలు, కె.శివలు పాల్గొని మాట్లాడుతూ డివిజన్ కార్పొరేటర్, టిడిపి ఫ్లోర్‌లీడర్ హరిబాబు నేతృత్వంలో డివిజన్‌లో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు కూడా చురుగ్గా జరుగుతున్నట్లు తెలిపారు. అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు వచ్చే విధంగా కృషి చేసినట్లు వివరించారు. డివిజన్‌లో జరగనున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమ ఏర్పాట్లపై చర్చించినట్లు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు భాషా, అశ్రీ మున్నీసా, పద్మ, శారద, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

34వ డివిజన్‌లో జన్మభూమి

ప్రజాశక్తి -వన్‌టౌన్

జన్మభూమిలో సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తెలిపారు. 34వ డివిజన్‌లో శనివారం ఐదో విడత జన్మభూమి జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, చంద్రన్నబీమా వంటి కార్యక్రమాలు పజలకు అండగా నిలుస్తాయని తెలిపారు. జన్మభూమిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ వన్‌టౌన్‌లోని వివిధ డివిజన్లలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సభకు డివిజన్ కార్పొరేటర్ కె.సరిత అధ్యక్షత వహించారు. కార్యరకమంలో డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణ, ఇఇ కోటేశ్వరరావు, డిఇ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ళ పట్టాలకు రిజిస్ట్రేషన్‌లు చేయాలి : సిపిఎం

34వ డివిజన్‌లో కొండ ప్రాంత వాసుల ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం 34వ డివిజన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేశారు. సిపిఎం 34వ డివిజన్ కార్యదర్శి కె.సూరిబాబు ఆధ్వర్యంలోని ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలపై ఎంఎల్ఎతో మాట్లాడారు.

వైసిపిలో చేరిన 49వ డివిజన్ యువత

ప్రజాశక్తి -వన్‌టౌన్

వైసిపి నగర అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 49వ డివిజన్‌లో వివిధ పార్టీలకు సంబంధించిన సుమారు 30 మంది యువకులు వైసిపిలోకి చేరారు. శనివారం ఆయన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వెలంపల్లి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మండేపూడి చటర్జీ, రాష్ట్ర మైనారీటి సెల్ కార్యదర్శి వాజీద్‌ఖాన్, నగర సహాయ కార్యదర్శి షేక్.జిలానీ, 49వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ రబ్బానీ, వైకాపా నాయకులు బత్తుల పండు పాల్గొన్నారు.

ఆక్రమణల్లో ఏలూరు రోడ్డు



రోడ్లపైన వ్యాపారాలు
కానరాని పుట్‌పాత్‌లు
ఇబ్బందులు పడుతున్న పాదచారులు
చోద్యం చూస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ప్రజాశక్తి- గవర్నరుపేట

నగరంలోని ప్రధాని రహదారి అయిన ఏలూరు రోడ్డు వ్యాపారస్తుల అక్రమణలకు అడ్డాగా మారుతుంది. ప్రధానంగా చల్లపల్లి బంగ్లా నుండి బీసెంట్ రోడ్డు వరకు రహదారులకు ఇరువైపులా ఉన్న ఫర్నిచర్ వ్యాపారస్తులు తమ విక్రయ సామాగ్రిని షాపుల వెంబడి ఉన్న ఫుట్‌పాత్‌లను దాటుకుని ప్రధాన రహదారి అయిన ఏలూరు రోడ్డు మీద పెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారు. రహదారుల పక్కన తోపుడు బండ్లు పెట్టి వ్యాపారాలు చేసే వారిపై పోలీసులు హడావుడి చేస్తుంటారు. పాదచారులకు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగేలా వ్యాపారాలు నిర్వహిస్తున్న ఫర్నిచర్ వ్యాపారులవైపు పోలీసులు కన్నెత్తి చూడపోవడం గమనార్హం. బీసెంట్ రోడ్డులో వ్యాపారాలు చేసుకునే చిన్న చిన్న వ్యాపారులను నిర్ధాక్షణంగా తొలగించి వారిపై కేసులు బనాయించి జరిమానాలు విధించే



రహదారులపైనే వ్యాపారాలు సాగిస్తున్న వ్యాపారులు

పోలీసులు బడా వ్యాపారుల దెబ్బకు ప్రధాన రహదారి అయిన ఏలూరురోడ్డు అక్రమణకు గురవుతున్నా పట్టించుకోపోవడంతో నగర వాసులు, పాదచారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాదచారులు నడిచేందుకు వీలు లేకుండా ఫుట్‌పాత్‌పై వస్తువులు పెట్టడం వల్ల పాదచారులు రోడ్డు మధ్యలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.అదే విధంగా ఫర్నిచర్ కొనుగోలు చేసేవారు వస్తువులను తీసుకెళ్లే క్రమంలో వాహనాలు రోడ్డుపై నిలుపుదల చేసే క్రమంలో వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ఏలూరు రోడ్డు, బందరు రోడ్డులను నాలుగు లైన్లుగా వెచ్చించి పాదాచారులకు ఫుట్‌పాత్‌లను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కార్పొరేషన్ అధికారులుతోపాటు పోలీస్ యంత్రాంగం దృష్టి సారించి తగిన చర్యలు తీసుకొని పాదచారులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

కన్నుల పండువగా లక్ష బొమ్మల కొలువు

ప్రజాశక్తి-గవర్నర్‌పేట

సమాజానికి భారతీయ కళావిరాట్ రూపాన్ని చూపించే ప్రయత్నంలో భాగంగా లక్ష బొమ్మల కొలువు పండుగ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు శ్రీ గాయత్రి సేవా హృదయం వృద్ధాశ్రయ నిర్వాహకులు డాక్టర్ ఆరేమండ రవి కళ్యాణ చక్రవర్తి తెలిపారు. శనివారం ఓ ప్రముఖ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ దినాలలో పిల్లల చేతిలో బొమ్మలు పెట్టి భారతీయ సంప్రదాయ, సంస్కృతులకు అద్ధం పట్టే విధంగా బొమ్మల కొలువులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సామాజికవేత్త సత్యవాణి మాట్లాడుతూ మనిషిలోని కళా నైపుణ్యానికి, సృజనాత్మకతకు బొమ్మలు జాగృతం చేస్తాయన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వివిధ రాష్ట్రాల సంప్రదాయ, సంస్కృతులను దృశ్య రూపకంగా ఈ ప్రదర్శన నిలుస్తుందన్నారు. ఈ నెల 11 నుండి 26వ తేదీ వరకు తెనాలి చెంచుపేటలో గల శ్రీ పద్మావతి కళ్యాణ మంటపంలో జరిగే ప్రదర్శనను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లక్ష



మాట్లాడుతున్న సత్యవాణి

బొమ్మల కొలువు పండుగను విక్షించే వారికి ప్రవేశ రుసుము పెద్దలకు రూ.10, పిల్లలకు రూ.5 వసూలు చేసి గాయత్రి సేవా హృదయ వృద్ధాశ్రయం నిర్వాహణకు వినియోగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు సేవా తత్పరులు, సామాజిక వేత్తలు, రిటైర్డ్ లెక్చరర్ బోప్పన రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- భవానీపురం

స్థానిక గట్టువెనుక ప్రాంతానికి చెందిన కుండనాల భాస్కరరావు 13వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు భాస్కరరావు తనయుడు, అల్యూమినియం పార్టీషన్, సీలింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడు కుండనాల అనిల్ వంశీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాధరపురం చెరువు సెంటర్, మర్రిచెట్టు వద్ద గల వి.వి.రాజు స్మారక అల్లూరి సీతారామరాజు గ్రంథాలయం వద్ద షుగర్ పరీక్షలు, రక్త పరీక్షలు, కిడ్నీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభిస్తారన్నారు. నెఫ్రాలజీ ఎండిడిఎం వడ్లమూడి శ్రీలత, వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్యుల బృందం పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఐటియు., ఐద్వా మహిళా సంఘం, డివైఎఫ్ఐ, సిపిఎం సహకారంతో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 14న స్థానిక మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మార్పును ఆహ్వానించినప్పుడే అభ్యున్నతి

ప్రజాశక్తి -వన్‌టౌన్

జిఎస్‌టి వంటి నూతన పన్ను విధానాన్ని ఆహ్వానించినప్పుడే దేశంలో అభ్యున్నతి సాధ్యమవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కెబిఎన్ కళాశాలలో రెండు రోజుల పాటు సదస్సు జరిగింది. శనివారం జరిగిన ముగింపు సభలో యుజిసి సహాయ కార్యదర్శి షకీల్ ఆహ్మద్ మాట్లాడుతూ దేశంలో పన్నులు ప్రారంభం నాటి నుండి నేటి వరకు వచ్చిన మార్పులను వివరించారు. మార్పును ఆహ్వానించకపోతే అభివృద్ధిని పొందలేమన్నారు. ఒక నూతన విధానాన్ని అవవలంభించినప్పుడే అనేక అడ్డంకులు వస్తాయని తెలిపారు. అనంతరం ఇగ్నో రీజనల్ సర్వీసెస్ డైరక్టర్ డాక్టర్ వి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఒకే వస్తువు అనేక రకాల పన్నులు వసూళ్ళు కొనసాగిందన్నారు. ఒకే వస్తువు దేశంలో విభిన్న ధరలకు లభించటం సరికాదన్నారు. కార్యక్రమంలో మద్రాస్ కేంద్రియ విశ్వవిద్యాలయం ఆచార్యులు అయూబ్‌ఖాన్ దావూద్, సీనియర్ విద్యావేత్తలు దేవామైన్‌దాన్, చార్టర్డ్ అకౌంటెంట్ ఎన్.గంగాధర్, కళాశాల సెక్రటరీ ఎన్.రజిత్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు, సదస్సు కన్వీనర్ డా.బెజవాడ రామయ్య, సి.శ్రీనివాసుల రెడ్డి, జిఎస్ శాస్త్రీత తదితరులు పాల్గొన్నారు.

ఎంవి చట్ట సవరణ బిల్లు రద్దు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి -వన్‌టౌన్

రవాణా రంగానికి ప్రమాద భరితమైన మోటారు వాహన చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ ఆటోవర్కర్స్ యునియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆటోవర్కర్స్ యూనియర్ రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు మాట్లాడుతూ ఆటో కార్మికులకు మోటారు వాహన చట్ట సవరణ బిల్లు గుదిబండలా మారిందన్నారు. ఎం.వి యాక్టును పార్లమెంటులో వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, హామీలను అమలు చేయకపోగా ఉన్న ఉపాధిని దెబ్బతీస్తున్నారని అన్నారు. కార్మికుల పొట్ట కొట్టే బిల్లును అందరూ వ్యతిరేకించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు వర్కర్స్ యూనియర్ పశ్చిమ నగర కమిటి



ధర్నాలో పాల్గొన్న నాయకులు

కార్యదర్శి ఎస్.డి.కరీముల్లా, సిఐటియూ పశ్చిమ నాయకులు శ్రీనివాసరావు, అప్పన్న, సర్దార్, సతీష్, రమణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఎల్ఎ, కార్పొరేటర్లు

ప్రజాశక్తి - విజయవాడ

గ్రామ సభల్లో ప్రజలు విరివిగా పాల్గొని వారి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 2వ డివిజన్‌లోని శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీలోని పరిటాల ఒంకారం కళ్యాణ మండపంలో స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణ అధ్యక్షతన శనివారం గ్రామ సభ జరిగింది. ఎమ్మెల్యేతో పాటు మేయర్ కోనేరు శ్రీధర్, దుర్గగుడి దేవస్థానం చైర్మన్ గౌరంగబాబు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. ఆయా విభాగాల అధికారులు ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిష్కరించాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు కోరారు. చంద్రన్న బీమా పథకం, స్వయంసహాయ సంఘాలకు రివాల్వింగ్ ఫండు, రేషన్‌కార్డులు తదితర వాటిని లబ్ధిదారులకు ఈ సందర్భంగా పంపిణీ జరిగింది.

8వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ సభల ద్వారా సాధ్యపడుతాయన్నారు. స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండు, చంద్రన్న బీమా పథకం కింద బాండ్‌లు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు జరిగే గ్రామ సభల డివిజన్లు

"జన్మభూమి-మా ఊరు" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల పరిధిలోని పలు డివిజన్లలో గ్రామ సభలు జరుగుతున్నాయి. పశ్చిమ నియోజకవర్గంలోని 26వ డివిజన్ షాదీఖానాలో ఉదయం 10 గంటలకు గ్రామ సభ ప్రారంభమవుతుంది. 33వ డివిజన్ విద్యాధరపురంలోని మర్రిచెట్టు సెంటర్‌లో గ్రామ సభ జరుగుతుంది. నోడల్ అధికారి కె కోటేశ్వరరావు నేతృత్వంలో టీమ్ లీడర్ ఎం రవికుమార్ , స్థానిక కార్పొరేటర్స్ అధ్యక్షతన గ్రామ సభలు జరుగుతాయి.

తూర్పు నియోజకవర్గంలోని 14వ డివిజన్ రామలింగేశ్వరనగర్ మల్లిపర్వస్ బిల్డింగ్‌లో ఉదయం 9 గంటలకు గ్రామ సభ ప్రారంభమవుతుంది. నోడల్ అధికారి ఎంఐజాక్ పర్యవేక్షణలో టీమ్ లీడర్ కె కోటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహిస్తారని కమిషనర్ జె నివాస్ తెలిపారు. ఆయా డివిజన్లలోని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సెంట్రల్, రూరల్ వార్తలు



కె.పల్లవికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న పట్టాభిరామ్ తుర్లపాటి

గంటలో అరవై అంశాలు మాట్లాడి ప్రపంచ రికార్డు

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

నగరానికి చెందిన కె.పల్లవి అతిచిన్న వయసుల్లో అరవై నిమిషాల్లో 60 సామాజిక అంశాలను అనర్గళంగా చెప్పి పపంచ రికార్డును నెలకొల్పింది. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. భ్రూణహత్యలు, నవ్యాంధ్ర నిర్మాణం, మద్యానికి బానిసలుగా ఎలా మారతారు, వంటి సామాజిక అంశాలపై గంట పాటు నిర్విరామంగా ప్రసంగించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సంగీత విద్వాంసులు పోపూరి గౌరీనాథ్ మాట్లాడుతూ ఒక్క విద్యతోనే అంతా సాధ్యం కాదని, సామాజిక అంశాల పట్ల పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యనారాయణ మాట్లాడుతూ పల్లవి పదవ తరగతి వరకు చదవటానికి అవసరమైన ఖర్చును తాను భరిస్తానని హామీ ఇచ్చారు. విజయవాడ నగరానికి చెందిన పల్లవి ఇంకా మంచి పేరుప్రఖ్యాతలు సంపాదించాలని ఆశీర్వదించారు. నక్కా రాములు, కోటేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు నక్కా వీరభద్రరావు పల్లవిని అభినందించిన ఆర్థిక సహాయం అందించారు. ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకులుడాక్టర్ తుర్లపాటి పట్టాభిరామ్ పల్లవికి సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరీదు రామకృష్ణ, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమి ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు, సంగీత దర్శకులు వీణాపాణి, సెయింట్స్ జాన్స్ స్కూల్ సత్యనారాయణపురం బ్రాంచ్ ప్రిన్సిపల్ కె.వి.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని శాసన మండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ వద్ద గల వేదిక కళ్యాణమండపం నందు రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని శాసన మండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదాన అవసరం ఎక్కువగా ఉందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటుందని, రక్తదానం చేయడం వల్ల అటువంటి వారిని ఆదుకుని ప్రాణాలను నిలపవచ్చని తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఇటువంటి కార్యక్రమాలకు మంచి ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. 2018 సంవత్సరం ముగింపులోపు 2018 మందితో రక్తదాన కార్యక్రమం నిర్వహించాలని డివైఎఫ్ఐ తీసుకున్న కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని అన్నారు. డివైఎఫ్ఐ వారికి రోటరీ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు చాలా చక్కగా సహకారం అందించారని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దోనేపూడి కాశీనాథ్, ఎంబివికె రాష్ట్ర కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, సిఐటియు తూర్పు నగర అధ్యక్షులు బోజెడ్ల నాగేశ్వరరావు పల్గొని రక్తదానం చేస్తున్న వారిని అభినందించారు. డివైఎఫ్ఐ తూర్పు నగర కార్యదర్శి రాజశేఖర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



రక్తదాన శిబిరంలో దోనేపూడి కాశీనాథ్, బోజెడ్ల, తదితరులు



పాటలు పాడుతున్న గాయకులు

అలరించిన స్వరార్చన

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

ప్రమోద ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వరార్చన'సినీ భక్తి సంగీత విభావరి అలరించింది. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో గాయకులు రామభద్రకుమార్, కె.వి.ప్రసాదరావు, శారదాశ్రీ, మీనాకుమారి, రామకృష్ణ, పవన్‌కుమార్‌లు భక్తిగీతాలను గానం చేశారు. పాలకడలిలో శేషశయ్యపై ..శరణం నీ దివ్య శరణం, సరిలేరు నీకెవ్వరు శ్రీహరి, రారా కృష్ణయ్య రారా కృష్ణయ్య వంటి భక్తి పాటలు పాడి అలరించారు. వీరికి కీబోర్డుపై డి.వీరభద్రరావు, తబలపై వి.చిట్టిబాబు సంగీత సహకారం అందించారు.

వైభవంగా సంగీత కార్యక్రమాలు

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

సంగీత సన్మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనా సంగీతోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ఆరవ రోజైన శనివారం సంగీత కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉదయం నగరంలోని సంగీత విద్వాంసులు త్యాగరాజు, ఆంజనేయ స్వామి విగ్రహాలను పల్లకీలపై ఉంచి సత్యనారాయణపురం పురవీధుల్లో సంకీర్తనా గానం చేశారు.

నేడు త్యాగరాజ పంచరత్న కృతులు ప్రత్యక్ష ప్రసారం చేయనున్న ఆకాశవాణి

ఎంతో విశిష్టత ఉన్న త్యాగరాజ స్వామి పంచరత్న కృతులను ఆదివారం ఉదయం 9 గంటలకు గోష్ఠిగానం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆకాశవాణి విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, కడప కేంద్రాలు ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నాయి.



విగ్రహాలతో సంకీర్తన చేస్తున్న విద్వాంసులు



ఆత్మగౌరవ దీక్షలో పాల్గొన్న కలెక్టర్‌లక్ష్మీకాంతం, ఎంఎల్ఎ

బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా చేయాలి

ప్రజాశక్తి - కంకిపాడు

బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా కృష్ణా జిల్లాను రాష్ట్రంలో మొదటిగా నిలబెడతామని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శనివారం హరిజనవాడ నుంచి శ్మశానవాటికి వరకు ఊరేగింపు నిర్వహించి చెంబుకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 1.85 లక్షల మరుగుదొడ్లు కట్టించామన్నారు. ప్రజలు బహిరంగా మలవిసర్జన చేయటం నిషేధించామన్నారు. దీనిలో భాగంగా జిల్లా ఆత్మగౌరవ దీక్షల్లో నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. బహిరంగ మలవిసర్జన వల్ల అనేక రకాల వ్యాధులుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం అందచేస్తున్న సహకారంతో ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు నిర్మంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ టి.శ్రీనివాస్‌రావు, ఎంపిపి దేవినేని రాజా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త విభజనకు సహకరించాలి : కమిషనర్



మాట్లాడుతున్న కమిషనర్ జె.నివాస్

ప్రజాశక్తి - విజయవాడ

నూటికి నూరు శాతం సెగ్రిగేషన్ అమలు చేయడానికి నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ జె.నివాస్ కోరారు. 8వ డివిజన్ కెపి నగర్‌లో కెపినగర్, ఆర్‌టిసి కాలనీ, పి అండ్ టి కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో కమిషనర్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తగా విభజించి, చెత్త సేకరణకు ఇళ్ల వద్దకు వచ్చే కార్మికులకు అందజేసి, సెగ్రిగేషన్ మెరుగుదలకు ఆయా కాలనీల ప్రజలు సహకరించాలన్నారు. తూర్పు నియోజకవర్గంలోని ఆయా కాలనీలు చెత్త సెగ్రిగేషన్ విధానాన్ని అమలు చేయడంలో ముందు ఉన్నాయని, మిగిలిన కాలనీల నివాసులు కూడా నూరు శాతం సెగ్రిగేషన్‌కు సహకరించాలన్నారు. ఆన్‌సైట్ కంపోస్టు విధానంపై అవగాహన కల్పించి వారికి బ్యాగ్‌తో కూడిన షిట్‌లను, కంపోస్టు చేయడానికి వినియోగించే రసాయనాలను కమిషనర్ అందజేశారు. సెగ్రిగేషన్ అమలు చేయడంలో 8 డివిజన్‌లోని కాలనీ వాసులు చూపిన శ్రద్ధపై కాలనీ వాసులను, కార్పొరేటర్‌ను కమిషనర్ అభినందించారు. నగర పరిధిలో నివాసాల నుంచి ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఆన్‌సైట్ కంపోస్టు యూనిట్‌లను ఏర్పాటు చేసి, కంపోస్టు చేయడం ద్వారా సేంద్రీయ ఎరువు తయారు చేయు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నివాసాల వద్దనే ఆన్‌సైట్ కంపోస్టు చేయడానికి వినియోగించు విధానంపై కాలనీ అసోసియేషన్ వారికి అవగాహన కల్పించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వాటిని కాలనీలో ఏర్పాటు చేసుకొని ప్రతి రోజు వారి కాలనీలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను బ్యాగ్‌తో కూడిన షీట్ లో వేసి బ్యాక్టీరియా రసాయనాలను వాటిలో కలిపి అక్కడికక్కడే సేంద్రీయ ఎరువును యారు చేయునట్లుగా చూడాలని కోరారు. ఆర్గానిక్ ఎక్స్‌పర్ట్ హరీష్ మాట్లాడుతూ తడి చెత్త అంటే వాసన వస్తుందనే అపోహ ప్రజల్లో ఉందని, నగరంలో ప్రతి రోజు ఉత్పత్తి అవుతున్న తడి చెత్తనంతటినీ కంపోస్టు చేసేంత యూనిట్ నగరంలో లేదని, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రజల ఆలోచనా విధానాన్ని మార్పు చేసి వారి నివాసాల నుంచి వచ్చే తడి చెత్తను వారి నివాసాలలోనే కంపోస్టు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎఎస్ఎన్ ప్రసాద్, స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

హస్తకళలను కాపాడుకోవాలి

ఎంఎల్ఎ డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-అమరావతి

హస్తకళలు క్రమేపీ కనుమరుగవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెదకూరపాడు శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. అమరావతి సంక్రాంతి జీవన వారసత్వ సంబరాల్లో భాగంగా అమరావతి వారసత్వ కేంద్రంలో ఏర్పాటుచేసిన లేపాక్షి హస్తకళా ప్రదర్శనను ఎమ్మెల్యే శ్రీధర్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరావతి ఘనమైన చారిత్రక నగరంగా అభివృద్ధి వైపు పయనించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత మూడున్నర సంవత్సరాల క్రితం ఉన్న అమరావతి ఇప్పుడున్న అమరావతికి అభివృద్ధిలో ఎంతో పురోభివృద్ధి సాధించిందన్నారు.. కేంద్రప్రభుత్వం వారసత్వ నగరంగా అమరావతిని ప్రకటించినప్పటి నుంచి అమరావతిలో అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా ఊపందుకున్నాయన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు స్థానికులు కూడా పూర్తిగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి నిరోధకులపై కఠినంగా ఉండాల్సి వస్తుందని ఆయన తెలిపారు. వారసత్వ అభివృద్ధి సలహాదారు గల్లా అమరేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మా అమరావతి నా వారసత్వ సంపద అనుకోవాలన్నారు. అప్పుడే అమరావతి వారసత్వ సంపదను పరిరక్షించుకోవచ్చన్నారు. పది రోజులపాటు జరిగే ఈహస్తకళల ప్రదర్శనను ప్రతి ఒక్కరూ తిలకించి హస్తకళలను ఆదరించాలని తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్ మీనాక్షిజైన్‌ను అమరావతిపై రూపొందించిన డాక్యుమెంటరీని ఎమ్మెల్యేకు సూచించారు. ఈకార్యక్రమంలో లేపాక్షి హస్తకళల ఎంపోరియం మేనేజర్ జి సుబ్బారావు, మండల టిడిపి బలరామ్, జాని, విష్ణు పాల్గొన్నారు. హస్తకళల ప్రదర్శన సందర్భంగా స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు.



సుందరయ్యనగర్‌లో మాట్లాడుతున్న కొట్టే కరుణాకరరావు

ఆటల పోటీలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - తాడేపల్లి

సంక్రాంతి ఆటల పోటీలు జయప్రదం చేయాలని కోరుతూ సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాల్లో ప్రజాసంఘాల నాయకులు శనివారం బైకుర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువతి యువకులు చెడు వ్యసనాలవైపు వెళ్ళకుండా ప్రతియేటా నిర్ణయించినట్లుగానే ఈ ఏడాది కూడా సుందరయ్యనగర్‌లో పెద్దఎత్తున సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలోలాగే ప్రజలు అన్నివిధాలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జగ్గన్న, నారిన నాగేశ్వరరావు, చింతల కొండ, కొట్టే కరుణాకరరావు, కె.కొండబాబు, పవన్‌కళ్యాణ్, ఎన్.చంద్రశేఖర్, దొడ్డిపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ట్రిబ్యునల్ ఉత్తర్వులకు విరుద్ధంగా

పాలవాగును ఎందుకు పూడ్చారు?

- పోలీసులతో సభలు నిర్వహించడమేమిటి?
- కన్సల్టేషన్ వర్క్‌షాప్‌లో రైతుల ఆగ్రహం
- దద్దరిల్లిన మందడం సిఆర్‌డిఎ కార్యాలయం



కుర్చీలు లేక గోడపై కూర్చున్న మహిళలు



సమావేశ హాలులో సిఐతో రైతుల వాగ్వివాదం

ప్రజాశక్తి-తుళ్ళూరు

గ్రీన్‌ట్రిబ్యునల్ ఆదేశాలు అమలును తుంగలో తొక్కి నేడు పాలవాగును ఎందుకు పూడ్చారంటూ రైతులు సిఆర్‌డిఎ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాజధాని ప్రాంతం, తుళ్ళూరు మండలంలోని మందడం సిఆర్‌డిఎ కార్యాలయంలో కన్సల్టేషన్ వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా వాగుల ముంపు వలన పంటలు నష్టపోయామని, అప్పుడు పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు ఎవరికోసం వాగుల అభివృద్ధికి పూనుకుంటున్నారంటూ ప్రశ్నించారు. పాలవాగును ఎందుకు పూడ్చారో ముందు చెప్పాలంటూ రైతులు పట్టుబట్టారు. వాగుల యథాతథ స్థితిని కొనసాగించాలన్న గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను అమలు చేస్తున్నారా లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచబ్యాంకు బృందం వస్తోందని, రెండు గ్రామాల్లో సభలుంటాయని చెప్పి ఇప్పుడు నాలుగు గ్రామాలంటున్నారేమిటని సిఆర్‌డిఎ స్ట్రేటజీ డైరెక్టర్ జెఎస్‌ఆర్‌కె శాస్త్రిని ప్రశ్నించారు. సమావేశంలో రైతుల అభిప్రాయాలను మినిట్స్‌బుక్ రాయాలని పట్టుబట్టారు. దీనికి అధికారులు అంగీకరించలేదు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అరుపులు, కేకలతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో తుళ్ళూరు సిఐ యు.సుధాకరరావు కార్యాలయంలోకి రావడంతో, సిఐ బయటకు వెళితేనే తాముంటామని రైతులు తేల్చి చెప్పడంతో ఆయన బయటకి పోయాడు. అనంతరం వివిధ అంశాలపై వాడివేడిగా చర్చ జరిగింది.


ప్రస్తుత సమావేశాలకు ప్రపంచ బ్యాంకు బృందం రాలేదని, వివిధ ఎన్జీవోల ప్రతినిధులు సభల నిర్వహణకు సంబందించిన అంశాలను ప్రపంచబ్యాంకుకు నివేదిస్తారని శాస్త్రి చెప్పారు. అలాగే రాజధాని ప్రాంతంలో కొండవీటివాగు, పాలవాగు వరద నియంత్రణకు అన్ని చర్చలు తీసుకుం టామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వరద నియంత్రణ చర్యలవల్ల 96 కుటుంబా లు ప్రభావితమవుతున్నాయని, వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ సభ ఏర్పాటు చేశామన్నారు. దీంతో మరోసారి గందరగోళం నెలకొంది. 'అసలు వరద ప్రభావిత కుటుంబాలను పిలవకుండా సభకు రావాలని మాకెందుకు నోటీసులు పంపార'ంటూ రైతులు ప్రశ్నించారు. రైతులు కూర్చోవడానికి కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయకపోవడంపై 'రైతులు పిచ్చివాళ్లలా కనపడుతున్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

భూముల ధరలపై ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ఉడా అప్రూవల్ ఇచ్చిన భూములకు కూడా ఎన్‌ఒసి కావాలంటూ అధికారులు వేదిస్తున్నారు. మంగళగిరి మండలం నవులూరుకు చెందిన రైతు బిఎన్‌వి ప్రసాద్ అనే రైతు వాపోయాడు. పెనుమాకకు చెందిన రైతు మేకా వెంకటరెడ్డి మాట్లాడుతూ లింగాయపాలెంలో తనకున్న పొలాన్ని ల్యాండుపూలింగ్‌లో ఇవ్వలేదని, ఈ కారణంతో విద్యుత్ మోటారుకు కరెంటు సరఫరాను నిలిపివేశారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్ కెఈ సాదన, ప్లానింగ్ విభాగం ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ గణేష్‌బాబు, ప్రపంచబ్యాంకు సమన్వయ కర్త డాక్టర్ కీర్తి, భానూప్రసాద్, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

పాలేకర్ వ్యాఖ్యలతో ఇరకాటంలో ప్రభుత్వం

- శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికార్లపై అనుచిత వ్యాఖ్యలు
- అధికారుల్లో పెరుగుతున్న అసంతృప్తి
- ప్రకృతి వ్యవసాయ నామ సంవత్సరంగా ప్రకటించి ఇబ్బందుల్లో పడ్డ సిఎం చంద్రబాబు
- పాలేకర్ తీరు సరికాదన్న స్పీకర్ కోడెల



ప్రకృతి వ్యవసాయంపై శిక్షణిస్తున్న పాలేకర్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకృతి వ్యవసాయం శ్రేయోదాయకమని 2018ని ప్రకృతి వ్యవసాయ నామ సంవత్సరంగా ప్రకటిస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో సుభాష్ పాలేకర్ చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని తీవ్ర ఇరకాటంలోకి నెట్టాయి. భవిష్యత్తులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు అవసరం లేదని, వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఎత్తివేయాలని పాలేకర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ప్రకంపనాలు సృష్టించాయి. దీనిపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికార్లు మండిపడుతున్నారు. శాస్త్రీయత లేని ప్రకృతి వ్యవసాయానికి ఊతం ఇవ్వటం వల్లే పాలేకర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తు న్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని తప్పుబట్టడంపై రైతులు, అధికారుల్లోనూ గందరగోళం ఏర్పడింది. హైబ్రీడ్ విత్తనాలతో గతంలో కంటే వివిధ రకాల పంటలను భారీగా దిగుబడులు సాధిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టుకుని రైతులు వ్యవసాయంలో నిమగ్నమవుతున్నారు. సేంద్రీయ ఎరువులను వాడాలని ఒకవైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంటే మరోవైపు సేంద్రీయ వ్యవసాయం మంచిది కాదని, వాటిలో వాడే వానపాములు అసలైన వానపాములు కాదని, క్రిమికీటకాలతో కూడుకున్నదని చెప్పటం ద్వారా ప్రభుత్వ విధానాలనూ పాలేకర్ తప్పుబట్టినట్లయింది. గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా తొమ్మిది రోజుల పాటు ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరానికి ప్రభుత్వం యంత్రాంగం మొత్తం మోకరిల్లి పదికోట్లు కేటాయించి సుభాష్ పాలేకర్‌కు విస్తృత ప్రచారం కల్పించిం ది. కాని పాలేకర్ మొత్తం గా వ్యవసాయ శాస్త్రవేత్తలను, వ్యవసాయ కళాశాలలను, విశ్వవిద్యాలయాల పనితీరునూ విమర్శించటం తీవ్ర దుమారం చెలరేగుతోంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా రైతులకు మేలు ఒనగూరినట్లు నిరూపించగలరా అని పాలేకర్ సవాల్ విసిరారు. హైబ్రీడ్ విత్తనాల వల్ల అధిక దిగుబడులు వచ్చినట్లు నిరూపిస్తారా అంటూ ప్రశ్నించారు

పాలేకర్ చౌకబారు విమర్శలు మానుకోవాలి

ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయ అధ్యాపకుల సంఘం



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అత్యవసరంగా సమావేశమైన అధ్యాపక సంఘం నాయకులు

ప్రకృతి వ్యవసాయంతోనే అంతా మేలు జరిగిపోయినట్లుగా సుభాష్ పాలేకర్ భావించటం తగదని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు టి.శ్రీనివాస్, కార్యదర్శి జి.రామచంద్రరావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా లాంలోని విశ్వవిద్యాలయంలో అత్యవసరంగా సమావేశమైన అధ్యాపకులు ఈ మేరకు పాలేకర్ వ్యాఖ్యలను ఖండించారు. వ్యవసాయప విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, కళాశాలలు వల్ల రైతులకు ప్రయోజనం లేదని, వాటిని మూసేయాలని పాలేకర్ వ్యాఖ్యానించడం తమను దిగ్భ్రాంతి, అసహనానికి గురి చేసిందన్నారు. పాలేకర్‌కు ఏం కావాలని ప్రశ్నించిన వారు ఆయనేం సాధించటానికి ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. వ్యవసాయంలో ప్రకృతి వ్యవసాయం ఒక భాగమేగాని మొత్తం ఈ విధానంలో మేలు జరుగుతుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు. రైతులకు మేలు చేయాల్సిన వ్యక్తి శాస్త్రవేత్తలపైన, అధ్యాపకులపైన విమర్శలు చేయటం తగదన్నారు. ఇటువంటి చర్యలవల్ల ప్రకృతి వ్యవసాయం రైతుల్లో ప్రాచుర్యం పొందదన్నారు. ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలను చేయవద్దని, ఈ వ్యాఖ్యలను తాము నిరసిస్తున్నామని చెప్పారు.

జనవరి 25వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో ఓటరు నమోదు పట్ల అవగాహన కల్పించి చైతన్య పరుచుటకు స్వీప్ 2018 కార్యక్రమాన్ని పెనమలూరు మండల రెవెన్యూ అధికారి వి.మురళీ కష్ణ ప్రారంభించారు.

పెండింగ్‌లో బిల్లులు...ఏజెన్సీల అవస్థలు..

జడ్‌పి, ఎలిమెంటరీ స్కూళ్లు, వంట ఏజెన్సీలకు బిల్లులు పెండింగ్

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం మండలంలో వంట ఏజన్సీలు అప్పుల ఊబిలో చిక్కుకుని అల్లాడుతున్నారు. నెలల తరబడి బిల్లులు పెండింగ్ పడటంతో వంట చేయడంచాలా కష్టమవుతోందని వాపోతున్నారు. జడ్పి స్కూళ్లకు రూ.3.50 లక్షలు,ఎలిమెంటరీ స్కూళ్లకు రూ.7.50 లక్షలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. చిల్లర దుకాణాల్లో అప్పులు తెచ్చిన వారు కొందరైతే, బయట అప్పులు తీసుకొచ్చి వంట చేస్తున్న వారు మరి కొందరున్నారు. అంతిమంగా ఏజన్సీ మహిళలు అష్టకష్టాలు పడుతున్నారు. వీరి కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 54 ఎంపీపీ,ఎయిడెడ్, ఎనిమిది జిల్లా పరిషత్ పాఠశాలున్నాయి. ఆస్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. రోజూ 7 వేల నుంచి 7,400 మంది వరకుపిల్లలు భోజనం చేస్తున్నారు. విద్యార్థులకు రుచిగా వంట చేసి పెట్టాల్సిన బాధ్యత మహిళల మీద ఉంది. బిల్లులు రాకపోయినా, నిత్యావసర సరకుల ధరలు పెరిగినా తప్పక వంట చేస్తున్నారు.



భోజనం తింటున్న విద్యార్థులు

భవిష్యత్తు బాగుంటుందని అప్పులు చేసి భోజనం వండుతున్నారు. ప్రభుత్వం బియ్యం సరఫరా చేస్తోంది. కందిపప్పు, దినుసులు, నూనె వంటివి బయట కొనుగోలు చేయాల్సివస్తోంది. వాటి ధరలు విపరీతంగా పెరగటంతో వంట మహిళలకు అవస్థలు తప్పడం లేదు. కూరగాయల ధరల పరిస్థితి అలాగే తయారైంది. రెండు నెలలుగా కందిపప్పు, చింతపండు, నూనె ధరలు ఒకటికి రెండు రేట్లుఅధనంగా పెరడగంతో ఒక కూర, సాంబారు పెట్టేందుకై నానా అగచాట్లుపడుతున్నారు. జిల్లా పరిషత్ హైస్కూళ్లలో అధిక సంఖ్యలో పిల్లలుండటంతో మరింత ఇబ్బంది పడుతున్నారు. ఎనిమిది హైస్కూళ్లకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిశంబర్ నెలలకు గానూ 4లక్షల రూపాయలు రావాల్సి ఉంది. ఎలిమెంటరీ స్కూళ్లకు అక్టోబర్, నవంబర్, డిశంబర్ రా వాల్సి ఉందని వంట వారలు తెలిపారు. వేతనాల పరిస్థితి అలాగే ఉందంటున్నారు.ప్రభుత్వం స్పందించి బిల్లులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఎంఇఒ మార్గరేట్ వివరణ

వంట ఏజన్సీ మహిళలకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాపరిషత్ స్కూళ్లకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించి రూ.3.70 లక్షలు బడ్జెట్ ట్రజరీ నుంచి క్లీయరెన్స్ వచ్చింది. బ్యాంకు నుంచి నగదు వారి ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. మిగిలిన రెండు నెలలూ కొద్ది రోజు ల్లో వస్తుంది. ఎలిమెంటరీ స్కూళ్లకు రెండు నెలలు బడ్జెట్ రావాలి. అధికారులు బడ్జెట్ కేటాయింపుకు చర్యలు తీసుకున్న వెంటనే వారి ఖాతాల్లో నగదు పడుతుంది.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం



పెనమలూరు జన్మభూమిలో సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పెనమలూరు

ప్రజల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెనమలూరు ఎంఎల్‌ఎ బోడె ప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని శనివారం పెనమలూరులో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, సామజిక పింఛన్లు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. విద్య, ఆరోగ్యం, అంగన్‌వాడి గ్రామీణ ఉపాధిశాఖ, పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రత్యేకాధికారి కష్ణ కుమారితో కలిసి ఆయన ప్రారంభించారు. గర్భిణులకు భోగి పండ్లు, పసుపు కుంకుమతో గాజులు ఇచ్చి శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు కబడ్డీ పోటీలు ప్రజానీకాన్ని ఉత్సాహపరిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ సాధికారత కమిటీ చైర్మన్ పంచుమర్తి అనురాధ, ఎంపిపి బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపిపి కోయ ఆనంద్, గ్రామ సర్పంచి మోడే సుభద్ర, తెలుగుదేశం మండల అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు పాల్గొన్నారు.



కేసరపల్లి జన్మభూమిలో మాట్లాడుతున్న ఉషాకుమారి

శిథిలావస్థకు చేరిన లాకుల సెంటర్ పాత వంతెనకు ప్రత్యామ్నాయంగా కొత్త వంతెనను నిర్మించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని, నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయాన్ని వెంటనే బాగుపరచి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, చెత్తా చెదారంతో నిండిన పంచాయతీ ఆఫీసు ఖాళీ స్థలాన్ని తక్షణం శుభ్ర పరచి ఆక్రమణలకు గురికాకుండా ప్రహరీగోడ నిర్మించాలని, పాత పంచాయతీ ఆఫీస్‌కు మరమ్మతులు చేయించి కార్యాలయాన్ని అక్కడకు తరలించి ప్రజలకు అందుబాటులో వుంచాలని సర్వేనం 14 గ్రామ కంఠం భూమిని సర్వే చేయించి అక్కడ నివసిస్తున్న వారికి కొత్త జీవో ప్రకారం రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలనీ, తాడిగడప డొంక రోడ్డు వీధిలో కల్వర్టు లేక ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని వెంటనే కల్వర్టు నిర్మించాలనీ, పలు సమస్యలను ప్లేకార్డుల రూపంలో సిపిఎం నాయకులు సభా దష్టికి తీసుకువచ్చి ప్రజలకు బాసటగా నిలిచారు. సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ కలుగజేసుకుని సిపిఎం నాయకులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిస్తామని సభాముఖంగా ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు పార్టీ శాఖా కార్యదర్శులు షేక్.ఇబ్రహీం, ఎం.సత్యనారాయణ, పంచాయతీ వార్డు మెంబర్ షేక్ గాలిబ్ భీ, సిఐటియు మండల నాయకులు రాఘవయ్య, మహిళ సంఘం కార్యదర్శి షేక్ వలీమాభి, హుస్సేన్ భి, డివైఎఫ్ఐ నాయకులు షేక్. కాసింవలి, జోషఫ్ సాయి, జగన్నీ, పీయం యనమలకుదురు నాయకులు షేక్ ఖాసిం తదితరులు నాయకత్వం వహించారు.

గన్నవరం : వందలాది మంది జనాల సమక్షంలో జన్మభూమిని పండుగలా జరుపుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని, ప్రభుత్వం ఉద్దేశ్యం కూడా ఇదేనని రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు, ఐఎఎస్ అధికారి ఉషాకుమారి అన్నారు. శనివారం మండలంలోని కేసరపల్లి పంచాయతీ వద్ద సర్పంచి సాతులూరి శివనాగరాజకుమారి అధ్యక్షతన జ న్మభూమి-మా ఊరు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉషాకు మారి మాట్లాడుతూ ప్రజల వద్దకే అధికారులు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి జన్మభూమి వేదిక అవుతుంద న్నారు.పల్లెల్లోని ప్రజలందరికీ మినరల్ వాటర్ అందించాలని రూ.850 కోట్లతో పథకాలు ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఆతర్వాత ఇంటింటికీ కుళాయి ఇస్తుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వింతతువు ల్లోఆత్మస్థైర్యం కలిగించడానికి పింఛన్ రూ.వెయ్యి, రూ1500 ఇస్తుందని తెలిపారు. మహిళలు, రైతులకు చేయూత నివ్వడానికి రుణమాఫీ చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు సభకు రావడాన్ని చూసి మిక్కిలి సంతోషించారు. ఎంపిపి పట్రా కవిత, జడ్పిటిసి మరీదు లక్ష్మీదుర్గలు మాట్లాడుతూ అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు వచ్చే మార్చి తర్వాత అంది స్తారన్నారు. పక్కా గృహాలు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం ఉషాకుమారి చేతుల మీదగా పేదలకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మూల్పూరు బాలకృష్ణారావు, ఏఎంసి చైర్మన్ పొట్లూరి బసవరావు, మండల ప్రత్యేకఅధికారి సుధాకర్, ఎంపిడిఓ ఇందిరాప్రియదర్శిని, తహశీల్దార్ మాధురి, పంచాయతీ కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **(ప్ర.వి)**

కంకిపాడు : ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన పనిలేకుండా అధికారులే మీ గ్రామం వచ్చి పరిష్కరిస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని నెప్పల్లి, చలివేంద్రపాలెం గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు గ్రామసభలు శనివారం పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సామూహిక శ్రీమతంలో గర్భిణులను ఆశీర్వదించారు. చిన్నారులకు భోగిపళ్లు పోశారు. పలు రంగాల్లో విశేష సేవలు అందించిన వృద్ధులను సన్మానించారు. మండలంలోని పాఠశాలకు మౌళిక వసతులు కల్పిస్తున్న దివీస్‌ల్యాబ్ ప్రతినిధిని ఉపాధ్యాయులు సన్మానించారు. నెప్పల్లి, చలివెంద్రపాలెం రేషన్‌కార్డులు, ఫించన్‌లు పంపిణీ చేశారు. కొత్తగా పెట్టిన ఆర్జీలు మొత్తం 69 వచ్చాయని తహశీల్దార్ ఎల్లారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేవినేని రాజా, జడ్పిటిసి సభ్యులు గొంధి శివరామకృష్ణ, ఎండిఒ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు. **(ప్ర.వి)**



కంకిపాడులో రుణామాఫీ పత్రాలను అందజేస్తున్న ఎంఎల్‌ఎ



ఓటరు నమోదుపై అవగాహన చేస్తున్న అధికారులు

ఓటర్ల నమోదుపై అవగాహన

ప్రజాశక్తి - పెనమలూరు

జనవరి 25వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో ఓటరు నమోదు పట్ల అవగాహన కల్పించి చైతన్య పరుచుటకు స్వీప్ 2018 కార్యక్రమాన్ని పెనమలూరు మండల రెవెన్యూ అధికారి వి.మురళీ కష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండినవారు కొత్త ఓటరుగాను, 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కానివారు తమ ఓటును నమోదు చేయుంచుకోవాలని ఎంఆర్ఒ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం వంటిదని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవటానికి ఓటరుగా నమోదు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా యనమలకుదురు పంచాయతీ ఆఫీసు నుండి జన్మభూమి వంతెన వరకు అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ ప్రదర్శనలో జన్మభూమి ప్రత్యేకాధికారి కష్ణ కుమారి, ఎంఆర్ఒ మురళీ కష్ణ, ఎంపిడిఒ రామ చందరరావు, ఎంఇఒ జాస్తి ఆశాలత, డిప్యూటీ తహసీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు, ఆరోగ్య శాఖాధికారి సిహెచ్.రామారావు, ఎస్ఐ తిరుపతిరావు, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.



సీమంతాలు చేస్తున్న విజయలక్ష్మీ, అధికారులు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - గన్నవరం

గ్రామాల్లోని గర్భిణులకు సామూహిక సీమంతాలు చేయడం శుభ పరిణామమని, ఇది సంప్రదాయంగా కొనసాగించాలని జడ్పిటిసి సభ్యులు మరీదు లక్ష్మీదుర్గ ఆకాంక్షించారు. శనివారం మండలంలోని కేసరపల్లిలో ఏఎంసి చైర్మన్ పొట్లూరి బసవరావు, ఇతర దాతల సహకారంతో ఐసిడియస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. పెద్దలు పొట్లూరి విజయలక్ష్మీ చేతుల మీదుగా సీమంతాలు జరిపారు.ముఖ్య అతిథిగా లక్ష్మీదుర్గ మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని గర్భిణులకు సీమంతాలు చేయడం తక్కువగా ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితులే దానికి కారణమన్నారు. అలాంటి వారందరి కోరికను తీర్చడానికి సామూహిక సీమంతాలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎంపిపి పట్రా కవిత, సర్పంచ్ శివనాగరాజకుమారి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

9న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - గన్నవరం

సంక్రాంతిని పురస్కరించుకుని ఈ నెల 9వ తేదీన మండల స్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తు న్నామని శ్రీమల్లికార్జున హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్.మాధవీలత తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ముగ్గుల పోటీలు మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 2.30 గంటల వరకు ఒక గంట పాటు జరుగుతాయని చెప్పారు. బహుమతి ప్రధానోత్సవ సభలో ఎమ్మెల్యే వంశీ, తహశీల్దార్ మాధురి, ఎంఈఓ బిజి.మార్గరేట్, జడ్పిటిసి మరీదు లక్ష్మీదుర్గ, వికెఆర్ ఏడి డాక్టర్ కె.రాజేశ్వరి, మాజీ ప్రిన్సిపల్ ఎం.స్వర్ణకుమారి పాల్గొంటా రని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారంతా నిర్ణీత సమయానికి ఒక అరగంట ముందు పోటీల ప్రాంగణానికి రావాలన్నారు.

తెలుగుభాష, తెలుగు కవిత్వానికి పట్టాభిషేకం చేయాలనే సంకల్పంతో తెలుగులోగిలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో సహస్ర కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు పి.ఎస్.రావు తెలిపారు.



జూడో జట్టుతో కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్, తదితరులు

జూడో పోటీలకు కృష్ణావర్సిటీ జట్టు

ప్రజాశక్తి -విజయవాడ స్పోర్ట్స్

ఈ నెల తొమ్మిదో తేదీ నుండి 11 వరకు పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీఘర్‌లో జరుగనున్న జూడో పురుషుల టోర్నీకి కృష్ణా వర్సిటీ తన జట్టును ప్రకటించింది. సాయి కృష్ణా డిగ్రీ కళాశాల అడవినెక్కలం నుండి సిహెచ్ జగదీష్ దేవ కుమార్, ఎస్ఆర్ఆర్ విజయవాడ కళాశాల నుండి టి.మధూసూధనరావు, అడవినెక్కలం సాయి కృష్ణ డిగ్రీ కళాశాల నుండి ఓ.వంశీసాగర్ తదితరులు ఎంపికయ్యారు. ఈ జట్టుకు కోచ్ కమ్ మేనేజర్‌గా ఎస్.రాఘవేంద్ర వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన జట్టు సభ్యులను జూడో ఆర్గనైజింగ్ చైర్మన్, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ వీ.నారాయణరావు, కెబిఎన్ కళాశాల పీడీ ఎం.సాంబశివరావు, డి.హేమచందర్‌రావు, కృష్ణా వర్సిటీ క్రీడా బోర్డు సెక్రటరీ ఎన్.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

ప్రచార ఆర్భాటాలుగా గ్రామసభలు

స్థానిక సమస్యలకు కానరాని పరిష్కారం
వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించినా అరెస్టుల పర్వం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ ప్రతినిధి

'ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం ప్రచార ఆర్భాటంగానే సాగుతోంది. ప్రజా సమస్యలకు కనీస పరిష్కారం లభించడం లేదు. ప్రభుత్వ కార్యక్రమాన్ని అధికార టిడిపి కార్యక్రమంగా మార్చేయడం విమర్శలకు తావిస్తోంది. ప్రజా సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సిపిఎం నేతలను పలు ప్రాంతాల్లో జన్మభూమి సభలకు రాకుండానే అడ్డుకునేందుకు ప్రయత్నించడం, సభలకు రాకుండానే మరికొందరిని అరెస్టు చేయించి స్టేషన్‌లలో నిర్భంధించడం వంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య వాదులను ఆందోళనకు గురిచేస్తోంది.

వీక్షణం



సిపిఎం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు (ఫైల్)

విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజక వర్గాల్లోని 25 డివిజన్‌లో ఐదు రోజులుగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగమంతా ఈ కార్యక్రమంలో బిజీ, బిజీగా ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క అధికారి అందుబాటులో లేరు. పాలనా యంత్రాంగాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. ఈ క్రమంలో స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. కొండ ప్రాంతల్లోని ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం, కాలువగట్లు, కృష్ణా కరకట్ట ప్రాంతాల్లోని నివసించే ప్రజలకు పట్టాల సౌకర్యం కల్పిస్తామని, అద్దె గృహాల్లో నివసించే ప్రజలకు ఇళ్లు నిర్మించి ప్రభుత్వం ఇస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఇవన్నీ గత ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం నగర ప్రజలకు ఇచ్చిన హామిలే. సింగ్‌నగర్ ప్రాంతంలో ఎక్సెల్ ప్లాంట్‌లో డంపింగ్ చేసిన చెత్త తరలింపు వంటి హామీలు టిడిపి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా నెరవేర్చలేదు. మూడు నియోజక వర్గాల్లోనూ అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ (యుజిడి) విస్తరణ, తాగునీటి, మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడం, కొండ ప్రాంతాల్లో మెట్ల నిర్మాణం వంటి సమస్యలు ప్రజలను వేదిస్తున్నాయి. ఆటోనగర్ అతి పెద్ద పారిశ్రామిక వాడలో ఇప్పటికి కనీసం మంచినీరు సౌకర్యం కల్పించలేదు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ప్రాంతంలో వరద సమయంలో వచ్చే ముంపు సమస్య పరిష్కారానికి రామలింగేశ్వరనగర్ నుంచి కృష్ణాకరకట్టకు రక్షణ గోడ (రిటైనింగ్ వాల్) నిర్మాణం, కనకదుర్గ గుడి వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నిర్మిస్తున్న ఫ్లైవోవర్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగుతోంది. ఎన్‌టిఆర్ గృహ పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినా ఇప్పటికి ఒక్క ఇటుక పేర్చలేదు. మొదటి విడత నిర్మించే 10 వేల గృహాల లబ్ధిదారుల ఎంపికలోనూఅధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ క్రమంలో ఈ నేల 11వ తేదీ వరకు మరో ఐదు రోజులు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మార్చాల్సి ఉంది.



సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

వీరమాచనేని పద్దయ్య సిద్దార్థ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఉదయం ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఉపాధ్యాయులు విద్యార్థులపై బోగి పళ్లు పోసి ఆశీర్వదించారు. చిన్నారులు గంగిరెద్దు, హరిదాసు, కృష్ణుడు, సత్యభామ, గోపికల వేషాలతో అలరించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియచేసే విధంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎల్.ఎస్.రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు మన తెలుగు వారి పండుగల విశిష్టతను తెలియచేసేందుకు స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలని వాటి ప్రాముఖ్యతను చిన్నారులకు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కన్వీనర్ ప్రభాస్ పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో గంగిరెద్దుతో చిన్నారులు

105 భాషల్లో 105 పాటలు

గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

నగరానికి చెందిన బాలుడు రాహత్ మల్లాది అరుదైన రికార్డు సాధించాడు. 105 భాషాల్లో 105 పాటలను నిర్విరామంగా గానం చేసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోస్థానం దక్కించుకునేందుకు అధికారిక ఈవెంట్‌ను నిర్వహించారు. కళామంజరి, కొచర్ల ట్రస్ట్ సంయుక్తంగా గాంధీనగర్‌లోని శ్రీమారా ఫంక్షన్‌లో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్క్రిప్ట్ చూసుకోకుండా, ఎక్కడా తడబాటు లేకుండా వివిధ రకాల పాటలను పాడి అరుదైన రికార్డును నెలకోల్పాడు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహత్‌కు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్యాలయం ఛైర్మన్ కూచిభోట్ల ఆనంద్, కల్చరల్ సెంటర్ సీఈఓ ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ పి.వివిఎన్.కృష్ణ, గోళ్ల నారాయణరావు, వెన్నా వల్లభరావు, గుమ్మా సాంశివరావు, సిస్టర్ బిజిఫిలిప్, డాక్టర్ ఎం.సి.దాసు, పి.కృష్ణాజీ, పార్ధసారధి, రాహత్ తల్లిదండ్రులు, శిరీష, అనిల్, కళామంజరి నిర్వాహకులు హరగోపాల్, పివిఎల్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.



పాటలు పాడుతున్న రాహత్

ఫిబ్రవరి 25 నుంచి అంతర్జాతీయ కవి సమ్మేళనం

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

తెలుగుభాష, తెలుగు కవిత్వానికి పట్టాభిషేకం చేయాలనే సంకల్పంతో తెలుగులోగిలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో సహస్ర కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు పి.ఎస్.రావు తెలిపారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవనిగడ్డలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వెయ్యిమంది కవులతో 'అంతర్జాతీయ సహస్ర కవి సమ్మేళనం- వెయ్యి కవితల పండుగ'ను నిర్వహించటం జరుగుతుందన్నారు. సమాజ మార్పు కోసం అహర్నిశలు శ్రమించే కవుల్ని, రచయితల్ని ఒక చోట చేర్చి వారి కవిత్వాన్ని గౌరవించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ విమర్శకులు బిక్కి.కృష్ణ, ఆహ్వాన కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ, సచిత్ర ఫౌండేషన్ ఛైర్మన్ సుచిత్ర, జర్నలిస్టు సిహెచ్.రాఘవేంద్ర శేఖర్, కె.సంపత్, చిత్రాడ. కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వ్యవస్థాపకులు పిఎస్ రావు, తదితరులు